నేటి దినపత్రిక సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

మంగళవారం 6 ఫిబ్రవరి 2024 : పేజీలు 11

## కర్నూల్ రేంజ్ నూతన డిఐజికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ



కడప బ్యూరో
**మేజర్ న్యూస్:** కర్నూల్ రేంజ్ నూతన డిఐజిగా బాధ్యతలు చేపట్టిన ఐపీఎస్ సిహెచ్ విజయ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్సార్ జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్, సోమవారం బాధ్యతలు చేపట్టిన విజయరావుకు పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### -ప్రభుత్వం, అధికారులపై నమ్మకం పెంచేలా సమస్యల పరిష్కారం ఉండాలి

### -జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** బాధ్యతగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మరియు అధికారులపై ప్రజలలో నమ్మకం పెరగాలంటే జగనన్నకు చెపుదాం అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో వేగవంతంగా పరిష్కరించాలి. నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం అత్యంత కీలకం. రీఓపెన్ కాకుండా అర్జీలకు పరిష్కారం చూపించాలి. పెండింగ్ ఉన్న ఆర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. మరో రెండు మూడు వారాలు మాత్రమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికల కోడ్ రావచ్చు. ఈ రెండు మూడు వారాలు కూడా ప్రజల సమస్యలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి బాధ్యతగా వాటి పరిష్కారానికి కృషి చేయాలి. రెవెన్యూ డివిజన్, మండలాలలో కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పటిష్టంగా ప్రాధాన్యతతో నిర్వహించాలని డివిజన్ మరియు మండల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మాత్రమే కాకుండా ఏదైనా సమస్యతో ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు వారి నుంచి సమస్యను ఓపికగా సావధానంగా ఆలకించాలి. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సిఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మొదటిరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని అసెంబ్లీ లాబీల్లో ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ జిల్లాలో పలువురు యాదవ నాయకులను వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేర్పించిన విషయంపై మరియు బీసీ సభలు విజయవంతంగా నిర్వహిస్తున్న విషయంపై ఆరా తీసిన సీఎం ఎమ్మెల్సీని అభినందించారు. రాబోయే రోజుల్లో ఇదే విధంగా వైఎస్ ఆర్సిపి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలని సూచించారు.



## రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు




## ఆహార సంరక్షణపై విద్యార్థులకు అవగాహన




## అబద్ధపు హామీలతో అధికారంలోకొచ్చిన వైఎస్ జగన్




## జగనన్న ఏమిటి మాకు ఈ కష్టాలు

### -రిజిస్ట్రేషన్ కోసం రెండు రోజులుగా మహిళలకు తప్పని తిప్పలు
### -పనిచేయని సర్వర్లు
### -అధికారులు చొరవ తీసుకొని వెంటనే రిజిస్టర్లు చేయించాలంటున్న లబ్ధిదారులు



వివరాలు 2లో

## రానున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

### -బదిలీపై వచ్చిన మండల స్థాయి అధికారులకు

### -జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు



**కడప బ్యూరో మేజర్ న్యూస్:** రానున్న సాధారణ ఎన్నికను ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా విధులను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాలు నుండి ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, హౌసింగ్, జగనన్న ఆరోగ్య సురక్ష, జగనన్నకు చెబుదాం, వైద్యం, విద్య, నాడు-నేడు పనుల పురోగతిపై.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జేసీ జి. గణేష్ కుమార్, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష

మిగతా 2లో

## సూర్య దినపత్రిక వార్తకు స్పందన



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో లోపలి భాగములో అపరిశుభ్రతకు నిలయం చిట్వేల్ ఎంపీడీవో కార్యాలయమును శీర్షికన సూర్య దినపత్రికలో వార్త ప్రచురితమైన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్కడ ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రంగా చేయడంతో ప్రజలు అధికారుల చిత్తశుద్ధినీ ప్రశంసిస్తున్నారు చిట్వేలు సమాజ సేవకులు ప్రజలు మాట్లాడుతూ సూర్య పత్రిక లో సమస్యలతో పాటు సమాజంలోని రుగ్మతలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో పత్రిక ముందుందని తెలియజేశారు ప్రత్యేకంగా పత్రికా యాజమాన్యానికి వారి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

## దువ్వూరు నూతన తహసీల్దార్‌గా ఉమారాణి బాధ్యతలు

### -నంద్యాల జిల్లా నుంచి బదిలీ



**దువ్వూరు, మేజర్ న్యూస్:** దువ్వూరు మండల నూతన తహసిల్దార్ గా ఉమారాణి బాధ్యతలు చేపట్టారు. దువ్వూరు తహసీల్దార్ గా పనిచేస్తున్న రమా కుమారి సార్వత్రిక ఎన్నికలలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా కు బదిలీ పై వెళ్లారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు మండల తహసీల్దార్ గా పని చేస్తున్న ఉమా రాణి దువ్వూరు తహసీల్దార్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని,రెవెన్యూ పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేస్తానని ఆమె తెలిపారు. ఇక్కడ రెవెన్యూ సిబ్బందితో కలిసి పనిచేస్తానని తాహసిల్దార్ తెలిపారు. తహసిల్దార్ ఉమారాణిని డిప్యూటీ తాసిల్దార్ అలీ ఖాన్, ఆర్ఐ జాన్సన్, రెవెన్యూ సిబ్బంది, విఆర్వోలు ,విఆర్ ఏ లు కలిసి అభినందనలు తెలిపారు.

## ఆహార సంరక్షణపై విద్యార్థులకు అవగాహన



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** ఆహార సంరక్షణ,ఫుడ్ ప్రాసెసింగ్ పై అవగాహన నైపుణ్యం కలిగి ఉండాలని కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి వెంకటేశ్వర బేకరీ నందు విద్యార్థులకు ఫుడ్ ప్రాసెసింగ్ పై ఫుడ్ ప్రాసెసింగ్ సభ్యురాలు వీర పద్మజ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏఎండి రెస్టారెంట్లో ఆంధ్ర భోజనం తయారీ, కాంటినెంటల్, తందూరి,బిర్యానీ వంటివంటల తయారీలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులకు అవగాహన కల్పించడంతో వారిలోని నైపుణ్యాలతో వారికి మంచి అవకాశాలు కల్పించవచ్చని ఒకేషనల్ ప్రొఫెసర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షర్మిల,ఇంద్రజ,రాధ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి ఎంపిటిసి రమణ అనుచరులు చేరిక

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని రంగసముద్రం ఎంపీటీసీ1 కల్వకూరి రమణ అతని అనుచరులు దాదాపు 400 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అంబేద్కర్ విగ్రహం నుండి దాదాపు 200 ద్విచక్ర వాహనాలతో కమ్మవారిపల్లె లోని సిసిఆర్ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బద్వేల్ మాజీ శాసనసభ్యులు విజయమ్మ, యువ నాయకులు రితేష్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జా రోషన్న ఆధ్వర్యంలో కల్వకూరి రమణ తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గం యువ నాయకులు రితేష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయుటకై పాదయాత్ర చేయడం జరిగింది అన్నారు. పాదయాత్రలో అనేక సమస్యలను గుర్తించడం జరిగిందని వాటిని పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే తీర్చడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో బలోపేతం కొరకు ప్రతి ఒక్కరిని పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం ఎంపీటీసీ కల్వకురి రమణ మాట్లాడుతూ నా వెన్నంటే ఉంటూ కష్టనష్టాల్లో నడిచిన స్నేహితులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలోని పెద్దల సలహాలు, సహకారాలు తీసుకొని అందరిని కలుపుకొని వెళ్లి పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తానన్నారు. 2024 జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ లో ఒక సైనికుడిలా పనిచేసి పార్టీ విజయానికి శక్తి మేర కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భైరప్రసాద్, బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్న రాయుడు ,రంతు ,నడిపి వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు రామ సుబ్బారావు, సీత వెంకటసుబ్బయ్య, లేత్ మిషన్ షరీఫ్, ఇమామ్ హుస్సేన్, బిజ్జా భాష ,మండల తెలుగు యువత అధ్యక్షుడు సీతా బాలాజీ, కరిముల్లా, అన్వర్ భాష, ప్రసాద్ పాల్గొన్నారు.



## రానున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి)**హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై ఇతర ప్రాంతాల నుండి జిల్లాలోని వివిధ మండలాల్లో బాధ్యతలు చేపట్టిన అధికారులు.. బాధ్యతగా ఎన్నికల విధులను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో.. పోలింగ్ స్టేషన్ల వారీగా సమస్యలను క్లియర్ చేయాలని.. ఈ సమయంలో అయినా ఎన్నికల నిర్వహించేలా.. పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల సదుపాయాలను సంసిద్ధం చేయాలని.. ఆదేశించారు. ఎన్నికల విధి నిర్వహణలో ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా.. జగనన్న హౌసింగ్ లే అవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను.. ఇప్పటికే మొదటి దశలో పూర్తి చేసి గృహ ప్రవేశాలు కూడా చేయడం జరిగిందని.. అదే స్ఫూర్తితో మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తీ చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న జగనన్న హౌస్ సైట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లాలో వంద శాతం పూర్తి చేయాలన్నారు. 2వ దశ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు సంబంధించి నివేదికల వివరాలు, క్యాంపులో సర్జరీల పెండింగ్, ఈ కేవైసీ పెండింగ్ మొదలైన అంశాలపై సమీక్షించారు. నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల అక్నాలెడ్జ్మెంట్ డేటా పై సమీక్ష నిర్వహించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల స్థాయిలో సంతృప్త స్థాయిలో నిర్వహించాలని, ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులకు వెంటనే.. పరిష్కార మార్గాలను చూపాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన పనులు, ప్రయారిటీ బిల్డింగుల పెండెన్సీ, కేంద్ర ప్రభుత్వ పథకం విశ్వకర్మ పథకం అమలు, అడుదాం ఆంధ్ర పోటీల ఫలితాలు తదితర అంశాలపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనలో భాగంగా.. విద్య, వైద్యం, పోషకాహారం, మహిళా శిశు అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంబంధిత శాఖలను పటిష్టం చేసి.. క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలను సాధించేందుకు ఎంఎస్ఓలు, సిహెచ్ఓలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, బదిలీపై జిల్లాకు వచ్చిన కొత్త తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, సిహెచ్ వోలు, ఎంఎస్ వోలు, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# జగనన్న ఏమిటి మాకు ఈ కష్టాలు

### -రిజిస్ట్రేషన్ కోసం రెండు రోజులుగా మహిళలకు తప్పని తిప్పలు
### -పనిచేయని సర్వర్లు
### -అధికారులు చొరవ తీసుకొని వెంటనే రిజిస్టర్లు చేయించాలంటున్న లబ్ధిదారులు



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీలో జగనన్న ఇంటి పట్టాల,రిజిస్ట్రేషన్ ప్రక్రియ రెండవ రోజు సర్వర్ సరిగ్గా పనిచేయకపోవడంతో రిజిస్ట్రేషన్ కోసం చంటి బిడ్డలతో వచ్చిన తల్లులు, వృద్ధులు,మున్సిపాలిటీ నందు జగనన్న ఏమి మాకు ఈ కష్టాలంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గంటలకు తరబడి వేచి ఉన్న పనిచేయని సర్వర్లు, నియోజకవర్గ, పరిధిలోని అన్ని సచివాలయాల నుంచి లబ్ధిదారులు అధిక సంఖ్యలో రావడంతో ఉదయం నుంచి తిండి తిప్పలు లేక వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. సర్వర్ మొరాయించడంతో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ తలనొప్పిగా మారింది. ఈ విషయమై సంబంధిత అధికారులకు లబ్ది దారులు వివరణ, కోరగా సర్వర్ సరిగ్గా ,పనిచేయకపోవడంతోతామేమిచేయలేకపోతున్నామన్నారన్నారు. సమయం చాలా తక్కువగా ఉండడంతో ఆందోళన చెందుతున్న లబ్ధిదారులు. సర్వర్ సరిగ్గా పనిచేయుటకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవలసిందిగా లబ్ధిదారులు అధికారులను వేడుకుంటున్నారు.

## రేపు ఎంపీపీ చల్లా గంగాదేవి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం

**వేముల మేజర్ న్యూస్ :** వేముల మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం , ఈ నెల 7వ తారీకు అనగా రేపు బుధవారం ఉదయం 10:30 నిమిషములకు, వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనం నందు, గౌరవ మండల అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ , అధ్యక్షతన జరుగు మండల సాధారణ సర్వసభ్య సమావేశం కు సభ్యులందరూ హాజరుకావాలని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ పేర్కొన్నారు. సోమవారం ఉదయం వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం బుధవారం ఉదయం 10:30 గంటలకు ఉంటుంది అని, ఈ సమావేశానికి, జెడ్పీటీసీ సభ్యులు , సర్పంచులు మరియు ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యులు వీలు కలుగజేసుకుని తప్పక హాజరు కావాల్సిందిగా ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు తప్పకుండా సమగ్ర నివేదిక తో సమావేశం కి ,సమయ పాలన పాటించి రావాలన్నారు,ప్రతి ఒక్క అధికారి సమగ్ర నివేదిక తో సమావేశం కి రావాలని ఎంపీపీ కోరారు. సమావేశం అనంతరం అక్కడే మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.

## ఫిర్యాదులపై నాణ్యమైన పరిష్కారం అందాలి

### -జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్



**కడప బ్యూరో మేజర్ న్యూస్:** స్పందన", "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాల ద్వారా అందే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జేసీ జి.గణేష్ కుమార్ తోపాటు డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ జి.గణేష్ కుమార్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు.. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారులకు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు నాణ్యమైన పరిష్కారాలను అందించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

## వేంపల్లె తహసీల్దార్‌గా వెంకటేష్ బాధ్యతలు స్వీకరణ



**వేంపల్లె మేజర్ న్యూస్:** వేంపల్లె మండల తహసీల్దార్‌గా వెంకటేష్ నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది, ప్రజలు ఆయనను స్వాగతం పలికారు. ఇయన కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం దేవన కొండ మండల నుంచి వేంపల్లెకు బదిలీపై వచ్చారు. అలాగే ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఎన్. చంద్రశేఖర్ రెడ్డి చిత్తూరు జిల్లా నగరికి బదిలీ అయ్యారు.

# ఐ.సి.టి.పరిజ్ఞానం..ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం కొత్త బోయినపల్లె ఎస్.జె.యస్. యం ఉన్నత పాఠశాలలో సోమవారం ఇన్ఫర్మేషన్ అండ్ కమున్యూకేషన్ టెక్నాలజీ ట్రైనింగ్ (ఐ సి టి) ట్రైనింగ్ మూడో రోజు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రధానో పాధ్యాయురాలు భారతి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ మన జీవితంలోని ప్రతి అంశాన్ని, మనం పనిచేసే విధానం నుండి మనం కమ్యూనికేట్ చేసే మరియు నేర్చుకునే విధానం వరకు మార్చిందన్నారు. ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం అనేది ఆధారపడిన పునాది, ఇది వ్యక్తులు డిజిటల్ సిస్టమ్‌లతో సమర్థవంతంగా ఇంటరాక్ట్ అయ్యేలా చేస్తుందనీ,ఈ శిక్షణా తరగతుల్లో తాము ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానంకి సంబంధించిన కొన్ని ముఖ్యమైన అంశాలను చర్చించామన్నారు. ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ సమా చారాన్ని నిర్వహించడానికి మరియు ప్రసారం చేయడానికి ఉపయోగించే విస్తృత సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉంటుందనీ,నేర్చుకునే వనరులను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడం ద్వారా విద్య విప్లవా త్మకంగా మార్చిందనీ, ఇ-లెర్నింగ్ ప్లాట్ ఫారమ్‌లు, వర్చువల్ క్లాస్‌రూమ్‌లు మరియు ఆన్‌లైన్ కోర్సులు అన్ని వయసుల వ్యక్తులకు అనువైన అభ్యాస అవకాశాలను కల్పిస్తాయనీ ఆమె తెలిపారు. కాగా ఎనిమిది మంది రిసోర్స్ పర్సన్స్ తో పాటూ ఈ కార్యక్రమంలో మొదటి రోజు రాజంపేట నియోజక వర్గం నుంచి రాజంపేట,నందలూరు మండలాలు,రైల్వే కోడూరు నియోజక వర్గం నుంచి కోడూరు,పుల్లంపేట, పెనగ లూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్ మండలాల 137 మంది గణిత శాస్త్ర నుంచి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, రెండో రోజు ఫిజికల్ సైన్స్ నుంచి 73 మంది,మూడో రోజు బయాలజీ నుంచి 93 మంది హాజరైనారు, ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్కౌట్స్ తో క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక సేవ పెంపొందుతుంది



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక సేవ విద్యార్థులలో పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ముందంజలో ఉందని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మార్తాల వెంకట కృష్ణారెడ్డి అన్నారు. వైయస్సార్ జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన కార్యవర్గ సభ్యులు ఆర్జేడిని ఆయన కార్యాలయంలో సోమవారం ఉదయం కలసి గౌరవ సూచకంగా పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ గల విద్యార్థులకు విద్య, ఉద్యోగ అవకాశాలలో ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ మాస్టర్లు, కెప్టెన్లు అందరూ సేవాభావం కలిగి క్రమ శిక్షణతో పనిచేయాలన్నారు. స్కౌట్స్ అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, క్యాలెండర్ ప్రకారం వారంలో ఒక రోజు స్కౌట్స్ అండ్ గైడ్స్ కు ఒక పీరియడ్ కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డిని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యవర్గ సభ్యులు గౌరవ సూచికంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కడప జిల్లా కార్యదర్శి ప్రమీల, అన్నమయ్య జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, హెడ్ క్వార్టర్ జిల్లా కమిషనర్ రమణయ్య, జిల్లా అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్ , ఎంఈఓ లు నాగస్వర్ణలత, బేబీ, సుజాత, స్కౌట్ అధికారులు ఖాదరభాష, వెంకటసుబ్బయ్య ,బాలసుందరం, కొండారెడ్డి ,అంకల్ కొండయ్య, జిసిడిఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాచనపల్లె హైస్కూల్ లో బహుమతి ప్రధాన కార్యక్రమము

**దువ్వూరు, మేజర్ న్యూస్:** విద్యార్థులలో విజ్ఞాన అభివృద్ధినిపెంపొందించేందుకు పాఠశాలలో జరిగే ప్రతి పరీక్ష లలో విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు 'ట్రస్ట్ పర్ కమ్యునటి ఇనిషియేటివ్' సంస్థ తరుపున సంస్థ సభ్యులు మరియు పాఠశాల డెవలప్మెంట్ కమిటి చైర్మన్ సాకం ప్రభాకర్ రెడ్డి బహుమతులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి పైగా మైదుకూరు రూరల్ సిఐ శ్రీనాథ్ రెడ్డి దువ్వూరు ఎస్సై. శ్రీనివాసులు , మైదుకూరు పాలిటెక్నికల్ కాలేజి ప్రిన్సిపల్ గురుమూర్తి రెడ్డి విద్యార్థులకు అమూల్యమైన సందేశాలను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.చంద్రశేఖక్ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు అని శాకం ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సిఐ శ్రీనాథ్ రెడ్డి, ఎస్సై శ్రీనివాసులు,తదితరులను ఘనంగా సన్మానించడం జరిగిందని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శాకం రామసుబ్బారెడ్డి ,పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు సర్పంచ్ చంద్ర శేఖర్ రెడ్డి, విద్యాకమిటి చేర్మెన్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# రసాభాసగా సాగిన కౌన్సిల్ సమావేశం



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** నగరపంచాయితీ బడ్జెట్ సమావేశాలు సోమవారం మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం రసభస గా మొదలైనప్పటినుండి కౌన్సిలర్ అలీ వాహనాలకు డీజిల్ ఏ వాహనానికి ఎంతెంత ఖర్చు చేస్తున్నారో బిల్లులు చూపెంతవరకు సమావేశం జరగవద్దని చెప్పడంతో బిల్స్ చూపించడంతో సర్దుమునిగినప్పటికి, కోటి రూపాయలతో నగర పంచాయతీని నిర్మించినప్పటికీ సరైన ఫర్నిచర్ లేదని కుర్చీలను పక్కకు నెట్టేసి కింద కూర్చుని ఇలానే బైఠాయించారు. చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి కలగజేసుకోవడంతో కుర్చీలో కూర్చున్న మున్సిపల్ కౌన్సిల్ అలీ. అనంతరం కౌన్సిలర్ నాగిరెడ్డి మాట్లాడుతూ కోటి 17 లక్షలు ప్రభుత్వం ధనం ఉన్నప్పటికీ వీధిలైట్లు అడుగుతుంటే బడ్జెట్ లేదని సమాధానం ఇస్తున్నారు తప్ప వార్డులో ఎటువంటి పనులు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాలలో మీకు కావలసిన అంశాలపై ఆమోదం తెలుపుటకు ముందు రోజు మాత్రమే తెలియజేస్తున్నారని, వాటిపై పూర్తిగా వివరించడం లేదని, మీరు నిర్వహిస్తున్న సమావేశాలకు కాఫీ టీ బిస్కెట్లకు మాత్రమే వస్తున్నావా అంటూ నిలదీశారు . అనంతరం వైస్ చైర్ పర్సన్ కుమారి వర్రా



చంద్రకళ మాట్లాడుతూ ముందస్తు కార్యాలయంలో ఉద్యోగ ఖాళీలు ఉన్న విషయాలు తెలపడం లేదని, అర్థ బలం ఆర్థిక బలం ఉన్న వారికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని, ఆమోదించాలని ఇచ్చిన ఎజెండా పత్రాలలోని 14 అంశంలోని ఆప్కస్ ఉద్యోగం కొరకు వచ్చిన ఆర్జీని ఆమోదం తెలపాలంటూ ఉంచిన, వాటిని మేము ఆమోదించమని ఎజెండా పత్రాలను చించేశారు. అనంతరం రాజీనామా పత్రాలను కమీషనర్ రామకృష్ణ కు అందజేసి, సమావేశం నుండి వెళ్లిపోయారు. అనంతరం రాజీనామా చేసిన కౌన్సిలర్ మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో కౌన్సిలర్ల పై చిన్నచూపు ఉందని పనులు చేయడం లేదని వారికి నచ్చిన కౌన్సిలర్ల వార్డులలో మాత్రమే పనులు నిర్వహిస్తున్నారని, వారికి మున్సిపాలిటీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. మోపురి థెరిస్సా, వర్ర చంద్రకళ, ఎర్రగుడి భాస్కర్, షేక్ మహమ్మద్ అలీ లు రాజీనామా పత్రాలు అందజేశారు. నాయకులు అధికారులు కుమ్మక్కై దొంగ బిల్లులు సృష్టించి దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని ఆరోపించారు.లి మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి రాజీనామాలు చేసిన కౌన్సిలర్లతో చర్చించడంతో గంటలోనే తమ రాజీనామాలను వెనక్కి తీసుకున్నారు. అధికారుల చర్యల వల్లే రాజీనామాలు చేశామని, ఎలాంటి విభేదాలు లేవని కౌన్సిలర్లు రాజీనామాలను ఉపసంహరించుకున్నారు.

# అబద్ధపు హామీలతో అధికారంలోకొచ్చిన వైఎస్ జగన్

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలం బి జంగాలపల్లె గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి భార్య జ్యోతమ్మ,, తల్లి సరస్వతమ్మ ముందుగా గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా జ్యోతమ్మ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి పేద మధ్యతరగతి వారిని నిరుద్యోగులను తీవ్ర ఇబ్బందిపాలు చేశారన్నారు. ఇంటి పన్ను, కరెంటు చార్జీలు, బస్సుచార్జీలు,పెంచారన్నారు. స్టీల్ ఫ్యాక్టరీ,కట్టకుండా నిరుద్యోగులకు మోసం చేశారన్నారు. శనగ రైతులకు కనీసం మద్దతు ధర 6500ఇవ్వకుండా మోసం చేసార న్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి 15000 ఇస్తారన్నారు. ఆడబిడ్డ నిధి ద్వారా 18 ఏళ్ల నుండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇస్తారన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారన్నారు. సైకిల్ గుర్తుకు



ఓటు వేసి చంద్రబాబు ని ముఖ్యమంత్రిగా తన భర్త భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గాలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో కొండయ్య యాదవ్, పాపిరెడ్డి, సూర్య పెద్దిరాజు, యశోద, సరస్వతి, దస్తగిరమ్మ, శీలమ్మ, రాణి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్, గోపాల్, కృష్ణయ్య, హుసేన్, సంజీవ రాయుడు, శ్రీను శ్రీను, చెన్నరాయుడు, కొండారెడ్డి, సంజీవకర్ణ, నాగయ్య, శివరాం రెడ్డి, భాస్కర్, మహమ్మద్, పాములేటి, రామచంద్రారెడ్డి, నరసింహ, నాగేశ్వరరావు, నారాయణరెడ్డి, జగన్ రెడ్డి,రవీంద్ర,రాజారెడ్డి, అబ్దుల్, బాలరాజు, ఫక్రుద్దీన్, శ్రీరాములు, పుల్లయ్య, మండల తెలుగుదేశం,పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణలు తొలగించాలని వినతి

**రామాపురం మేజర్ న్యూస్ :** మండలం లోని సుద్ద మల్ల పంచాయతీ ఓబుల్ రెడ్డి గారి పల్లి కు చెందిన కొందరు రైతులు ప్రభుత్వ భూమిని ,చెరువును ,చెరువుకు నీటిని సరఫరా చేసే కాలువను అక్రమిస్తున్నరనీ మండల రెవెన్యూ అధికారి అరవింద్ కిషోర్‌కు శనివారం ఆ గ్రామం రైతు వినతి పత్రం అంద చేసి నట్లు సోమవారం రామపురంలో విలేకరులతో మాట్లాడారు. తనకు ఓబుల్ రెడ్డి గారి పల్లి నందు 35 సెంట్ల స్వంత భూమి ఉందని స్వంత భూమి ని, ఈ పొలం కు అనుకోని ఉన్న చెరువు సర్వే నంబర్ 213,సర్వే నంబర్ 197-1 అలాగే చెరువుకు నీటి సరఫరాచేసే కాలువ సర్వే నంబర్,1176, 184/2 (1 ఎకరం .50 సెంట్లకు పైగా ) లను కొందరు రైతులు వారిస్వంత అవసరలకోసం కాలువను,చెరువును పుడుస్తున్నరని, ఫిర్యాదులు తెలిపారు.అడ్డు వచ్చిన తనపై దాడికి దిగుతూ పరుష పదజాలంతో తిడుతూ బెదిరిస్తున్నారని మండల రెవెన్యూ అధికారి కి ఇచ్చిన వినతి పత్రం తెలియజేశారు. అలాగే సర్వే నంబర్ 204 నందు 1 ఎకరం 92 సెంట్లలో ప్రభుత్వ భూమి ఉన్నదనీ పైన చూపపడిన వారు ఆ భూమిని కూడా ఆక్రమించుకొని మమ్మలని ఇబ్బందులకు గురిచేస్తున్నారు, వ్యవసాయ అవసరాలకు వెళ్ళుటకు వీలులేకుండా చేస్తున్నారు ,కనీసం వరి కోత మిషన్ లు ,వ్యవసాయ యంత్రాలు వెళ్ళుటకు కూడా వీలు లేదు,ఈ భూమిని ప్రభుత్వం వారు స్వాదీన పరుచుకొని దారి ఏర్పాటు



చేయగలరు , పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వవచ్చు ,రైతులు పండించిన వరి ,వేరు శనిగ మొ" పంటలు ఆరపెట్టుకొనుటకు కళ్ళమలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఉపయోగం గా ఉంటుందనీ, ఇది వరకే మండల రెవెన్యూ అధికారి కార్యాలయం, మండల రెవెన్యూ సర్వేయర్ ,గ్రామ సర్వేయర్ ,జిల్లా రెవెన్యూ సర్వేయర్ ,ఇరిగేషన్ అధికారులు ఇక్కడి వచ్చి సర్వే నంబర్ 213,197-1లను చెరువుగాను ,చెరువుకు నీటిని సరఫరా చేసే కాలువను సర్వే నంబర్ 1176,సర్వే నంబర్ 184/2 ,(1 ఎకరం.50 సెంట్లకు పైగా ) లను ప్రభుత్వం చెప్పి ఉన్నారనీ ప్రభుత్వం వారి పైన తెలిపిన సర్వే నంబర్లో ఉన్న భూమిని స్వాధీన పరుచుకొని మాకు న్యాయం చేయాలని ఫిర్యాదులు పేర్కొన్నారు.వారుఆక్రమించుకోవడమే కాకుండా ,నా స్వంత భూమిని కూడా ఆక్రమించుకుంటూ అడ్డు వచ్చిన నాపై దాడికి దిగుతున్నారనీ, ఆడవారు అని చూడకుండా నా బార్య బిడ్డలని కూడా బయ బ్రాంతులకు గురిచేస్తున్నారనీ ఫిర్యాదుల పేర్కొన్నారు,వీరు స్వంత అవసరాల కొరకు రోడ్లు వేస్తే నా భూమి మునగడకు గురి అవుతుందనీ,అలాగే ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకుని వ్యవసాయ అవసరాలకు చెరువులకు నీరు అందేలా చూడలని,అలాగే వ్యవసాయ అవసరాలకు రాకపోకలకు ఆటంకం లే కుండ చూడలని వినతి పత్రంలో తెలిపారు.



## గండి దేవస్థానం హుండీ లెక్కింపు

**చక్రాయపేట మేజర్ న్యూస్:** గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్వామి వారి హుండీ ద్వారా రూ. 14.05 లక్షలు, అన్నదానం హుండీ రూ. 14,753 లు, బంగారం గ్రా. 8.200, వెండి గ్రా. 520.340 భక్తులకు ద్వారా వచ్చినట్లు ఇఓ ముకుందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, సభ్యులు, ఇన్స్పెక్టర్ జనార్ధన్, అర్చకులు కేసరిస్వామి, ఏపిజీబి మేనేజర్ అశోక్ కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె ఎస్సైగా శివకుమార్ బాధ్యతలు



**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె ఎస్సైగా శివకుమార్ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల నియమావళి లో భాగంగా బదిలీపై కడప జిల్లా గాలివీడు నుండి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగితే సహించేది లేదని ఉక్కు పాదం మోపి నివారిస్తామని ఎస్సై హెచ్చరించారు. రాబోయే ఎన్నికలు సజావుగా జరగడానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముందస్తుగా సమస్యాత్మక గ్రామాల పై నిఘా పెంచి పాత నేరస్తులు పిలిపించి సన్మార్గంలో నడిచేలా సూచిస్తామన్నారు. అదేవిధంగా మండలంలో ఎక్కడైనా కోడి పందాలు, జూదాల నిర్వహణ, నాటు సారా తయారీ, కర్ణాటక అక్రమ మద్యం సరఫరా నిరోధానికి కృషి చేస్తామన్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ శంకర, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పెద్దమండ్యం తహసీల్దార్‌గా లక్ష్మీ నాయక్ బాధ్యతలు



**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం తహశీల్దార్‌గా లక్ష్మి నాయక్ సోమవారం భాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహశీల్దార్ రాము బదిలీపై ఒంటిమిట్టకు బదిలీ పై వెళ్లడంతో ఆయన స్థానంలో అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం నుండి లక్ష్మి నాయక్ మండల తహశీల్దార్ గా ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజ సమస్యలును పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో డిటిలు రవి నాయిక్ ,గౌరీశంకర్, విఆర్ఓలు నావాజ్, నీలిమ,శ్రీరాములు,శ్రీనివాసులు నాయుడు, శివ శంకర, సిబ్బంది పాల్గొన్నారు.

## కలసపాడు తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్ఎస్ కృష్ణకుమార్

**కలసపాడు మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికల దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం రెవెన్యూ అధికారుల మార్పు చేర్పుల లో భాగంగా కలసపాడు తాసిల్దారుగా ఎన్ఎస్ కృష్ణ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన చిత్తూరు జిల్లా నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చిన విషయం తెలిసిందే .ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ కలసపాడు మండలం కడప జిల్లా సరిహద్దు మండల మైనందున సమస్యలు ఏమైనా ఉంటే త్వరగా పరిష్కరిస్తానని మండలాన్ని అభివృద్ధి దిశలో తీసుక వెళ్తానని తెలిపారు అనంతరం సిబ్బందితో ఇక్కడి పరిస్థితుల గురించి సమాచారాన్ని తెలుసుకోన్నారు. కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు



# వసంతపేటలో టిడిపి కార్యాలయం ప్రారంభం

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ పరిధిలో సోమవారం స్థానిక 26వ వార్డు టీడీపీ నాయకుడు మాజీ కౌన్సిలర్ సీతారామి రెడ్డి ఆధ్వర్యంలో 32వ వార్డ్ నందు టీడీపీ కార్యాలయం కడప టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ రోడ్డు నుండి నాయకులు, కార్యకర్తలు, మహిళలు మేళ తాళాల, ఊరేగింపుతో మునిసిపల్ కార్యాలయం మీదుగా వసంతపేట నందు ఏర్పాటు చేసిన నూతన కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప టీడీపీ పోలిట్ బ్యూరో మెంబర్ శ్రీనివాసుల రెడ్డి, టీడీపీ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, టీడీపీకి శుభపరిణామం అని, మేము కూడా ఈ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా కడప జిల్లా వ్యాప్తంగా టీడీపీ 7 సీట్లు గెలుస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన తండ్రిచేసిన అభివృద్ధిలో కనీసం 5 శాతం అభివృద్ధి కూడా చేయలేదని, యువత నిరుత్సాహం ఉన్నారని, నిత్యావసర, గ్యాస్, కరెంట్ బిల్లులు పెరిగాయని, రైతులకు గిట్టుబాటు ధర లభించటంలేదని, గత టిడిపి హాయాంలో రైతులను తమ ప్రభుత్వం ఆదుకుందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం ఇంటికి వెళ్ళే సమయం దగ్గర అయిందని అన్నారు , కడప ఎంపి స్థానం కూడా తాము కైవసం చేసుకుంటామని, టీడీపీ జనసేన ఒత్తులతో కలిసి పోయి నాయకులను కార్యకర్తలను వెళ్లి దాదాపు 150 నియోజకవర్గాలలో విజయకేతనం ఎగురవేసే దిశగా అడుగులు వేస్తున్నాం అన్నారు.వైసీపీ నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారని వారికి ఓటువేయవద్దు, టీడీపీకి ఒక అవకాశం ఇవ్వని కోరారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ 2 స్సంవత్సరాల క్రితమే తను అభ్యర్థిగా చంద్రబాబు ప్రకటించారని అన్నారు, ప్రొద్దుటూరు నియోజకవర్గ టికెట్



విషయంలో పొత్తులు కరారు అయ్యాక అభ్యర్థిని చంద్రబాబు బాబు ప్రకటిస్తారని, అభ్యర్థులు పెరగటం సహజమేనని అన్నారు. త్వరలో అధికారిక ప్రకటన వెలువడనుంది అని వెల్లడించారు. రానున్న తమ ప్రభుత్వంలో జాతీయ రహదారులు, రైలు మార్గాలు, స్టీల్ ప్లాంట్ సాధన కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, ఇక్కడి కార్యాలయంలో నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరిస్తారని, ఎమ్మెల్యే రాచమల్లు దౌర్జన్యాలు అడ్డు కట్ట వేసేందుకే ఇక్కడ కార్యాలయం ప్రారంభించామని తెలిపారు. టిడిపి జెండా ప్రొద్దుటూరులో త్వరలో ఎగరబోతోందని అన్నారు. వైసీపీ కౌన్సిలర్లు అసహనంతో ఉన్నారని, రానున్న ఎన్నికలలో తాను టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు, గెలిచి తన సత్తా చాటుతానని తెలిపారు. వైసీపీ ఇక్కడి టీడీపీ నాయకులలో అసంతృప్తిని అనైఖ్యతను రగిలించే ప్రయత్నం తాము తిప్పికొడతామని అన్నారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం, నియోజకవర్గంలో టీడీపీ గెలవటం ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**కలికిరి మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రత నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ ఆర్.మోహన్ ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. సోమవారం ఆయన పట్టణంలోని రోడ్డు నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని, తమ ఆటోలకు సంబంధించిన రికార్డులను, డ్రైవింగ్ లైసెన్సు ను కలిగి వుండాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఆటో డ్రైవర్లు మధ్యము సేవించి ఆటోలను నడుపరాదని, అధిక వేగము కూడదని, రేడియం స్టిక్కర్ లను ఆటోలకు అన్ని వైపులా ఏర్పాటు చేసుకొని, ప్రమాదములు జరుగకుండా అన్ని జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. అలాగే రోడ్డు పై ఎక్కడ పడితే అక్కడ ఆటోలను నిలపరాదని, ఇతర వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రవర్తించాలని, ఆటోలో ఎక్కే ప్రయాణీకులతో దురుసుగా ప్రవర్తించకూడదని, అదే విదముగా అనుమానితులు ఎవరైనా తమ ఆటోలలో ప్రయాణిస్తే అట్టి వారి వివరాలను వెంటనే పోలీసులకు తెలుపాలని తెలియచేశారు. పై నిబందనలను పాటించనివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని



ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ఏ.ఎస్.ఐ. మధుసూదనాచారి, హెచ్.సి. మనోహర్, కలికిరి పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# టీడీపీ విజయం ఖాయం : మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలో సోమవారం జయహో బిసి కార్యక్రమం గంగుల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీపీ విజయడంఖా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వంలో బీసీలకు ఒరిగిందేమీ లేదని వారిపై దౌర్జన్యాలు, అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించినట్లు తెలిపారు. బీసీల ఓట్లతో గెలిచిన వైకాపాకు ఆ బీసీలే రాజకీయ సమాధి కట్టడం ఖాయం అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీలు తమ సత్తా చాటి వలస నాయకులకు బుద్ధి చెప్పి తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు.రాజంపేట ఎంపీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైకాపా మాయమాటలు చెప్పి తంబళ్లపల్లెలో 46వేల ఓట్లు మెజారిటీతో గెలిచారని రాబోయే ఎన్నికల్లో బీసీలు 76 వేల ఓట్లతో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజ్యాధికారం అందించిన ఎన్టీఆర్, చంద్రబాబు లేనని నేడు ఆ బీసీలను ఊచకోత కోసిన ఘనత వైకాపాకే దక్కిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వచ్చేది టిడిపి జనసేన ప్రభుత్వమేనని వైకాపా అడ్రస్సు గల్లంతు కావడం ఖాయమన్నారు.తంబళ్లపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ సాయినాథ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వైకాపాలనలో మైనింగ్, ఇసుక మాఫియా భూముల ఆక్రమణ తప్ప అభివృద్ధి జరిగింది శూన్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన, టిడిపి ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తొలుత తంబళ్లపల్లె పాత బస్టాండ్ నుండి బీసీలు పెద్ద ఎత్తున జయహో బిసి నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట బీసీ సంఘం నాయకుడు సురేంద్ర, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కొటాల శివకుమార్, మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, బేరి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, కృష్ణమూర్తి నాయుడు, సోమశేఖర్, సిద్ధమల్ రెడ్డి, కోటకొండ రెడ్డప్ప, గంగరాజు, నర్సరీ శివ, నరసింహులు, రామచంద్రారెడ్డి, శంకర్ రెడ్డి, నారాయణ వందలాదిమంది టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# అర్హులకు భూ పంపిణీ చెయ్యండి

- ఇష్టారాజ్యంగా లబ్దిదారుల ఎంపిక
- పుల్లంపేటలో భూ పంపిణీపై సమగ్ర విచారణ జరపాలి
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ప్రజలు, టీడీపీ నాయకులు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** అర్హులైన వారికి భూ పంపిణీ చేయాలని, పుల్లంపేట మండలంలో లబ్ధిదారుల ఎంపికల పై సమగ్ర విచారణ జరిపించారు అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు పుల్లంపేట మండల వివిధ పంచాయతీల ప్రజలు మండల టిడిపి అధ్యక్షులు ఆరే సుధాకర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లంపేట మండలంలో జరుగుతున్న భూ పంపిణీ వ్యవహారం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందనీ, భూమి లేని నిరుపేదల కోసం భూ పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వాలు చేపడితే ఇక్కడ మాత్రం నాయకులు చెప్పిన వారికి, అనర్హులకు, అన్నీ ఉన్నవారినీ భూ పంపిణీలో లబ్ధిదారులుగా ఎంపిక చేయడం చూస్తుంటే భూ పంపిణీ వ్యవహారం ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. అలాగే కొన్ని పంచా యతీలలో భూములు ఎవరికివారు సబ్ డివిజన్ చేసుకుని ఒక్కొక్క కుటుంబంలో ఐదు ఆరు లబ్ధిదారుల పేర్లు పెట్టుకునిఅసలైనఅర్హులకు అన్యాయం చేస్తున్నారని ఆయన తెలియ జేశారు. వైకాపా నాయకులు తమ అనుచరులకు, తన కుటుంబ సభ్యులకు భూ పంపిణీపేరుతోప్రభుత్వ భూములను దోచుకునేందుకు సిద్ధమ య్యారని, రెవెన్యూ అధికారులు కూడా అధికార పార్టీ నాయకుల అవినీతికి వత్తాసు పలుకుతు న్నారని, అసలు భూ పంపిణీకి ఎంపిక చేసిన లబ్ధిదారుల లిస్టు చూస్తే లబ్ధిదారులు ఎంపిక ఎంత దారు ణంగా ఉందో అర్థం అవుతుందనీ, అందుకే జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేశామని, అసలైన భూమిలేని పేదలకు భూ పంపిణీ చేస్తే బాగుంటుందని, అలా కాకుండా అడ్డదారుల్లో దోచుకునేందుకు అవినీతి భూ పంపిణీ చేపడితే మాత్రం రాబోవు టిడిపి ప్రభుత్వంలో తప్పనిసరిగా తప్పు చేసిన వారిపై చర్యలుఉంటాయని, ఉన్న తాధికారులు ఇప్పటికైనా పుల్లంపేట మండలంలో జరుగుతున్న భూ పంపిణీ వ్యవహారాన్ని పరిశీలించి, అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలోటిడిపినాయకులువెంకట సుబ్బయ్య యాదవ్, ముద్దా గంగిరెడ్డి, కేతు రజినీకాంత్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, దొండ్లో పల్లి, కేతరాజు పల్లి , తిప్పాయపల్లి ప్రజలు పాల్గొన్నారు

# తంబళ్లపల్లె నూతన తహసిల్దార్‌గా బ్రహ్మయ్య



తహసిల్దార్ బ్రహ్మయ్యను అభినందిస్తున్న కార్యాలయ సిబ్బంది

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో నూతన తహసిల్దార్‌గా బ్రహ్మయ్య సోమవారం కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఎన్నికల నియమావళిలో భాగంగా అనంతపురం జిల్లా రాయదుర్గం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని సహచర రెవెన్యూ ఉద్యోగులు తనకు పూర్తి సహకారం అందించాలని రైతులను వారి సమస్యలపై కార్యాలయాలు చుట్టూ తిప్పించుకోరాదని అదే విధంగా రెవెన్యూ తో పాటు ఇతర సమస్యలపై అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి స్వాగతించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు కెవిన్, వీఆర్వో సంఘ అధ్యక్షుడు పూజారి వెంకటరమణ, మాధవరెడ్డి, రమణ, భరత్, శ్రీరాములు, మంజునాథ్, భద్రయ్య ఆపరేటర్లు కిషోర్, దినకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ యువ నాయకుడు బేరిపల్లి రఫీక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన బెస్తపల్లి యూత్



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం పెద్దనేని కాలువ గ్రామపంచాయతీ బెస్తపల్లికి చెందిన యువకులు బెరిపల్లి కి చెందిన వైఎస్ ఆర్సిపి మైనారిటీ యువ నాయకుడు మహమ్మద్ రఫీక్ ని మర్యాదపూర్వకంగా కలిసి పెద్దినేని కలువ గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడుతున్న మీకు మేము సహాయ సహకారాలు అందిస్తామని మండలంలో మన గ్రామపంచాయతీ బాగా అభివృద్ధి చెందాలని, బెస్తపల్లి నడిబొడ్డున ఉన్న ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన హాస్పిటల్ ను పరిశుభ్రం చేయడానికి మీరు సహకరించాలని అలాగే గ్రామపంచాయతీలోఏ పల్లెలోనైనా సరే అత్యవసర సమయాల్లో మేము వాలంటీర్లుగా గ్రామం అభివృద్ధి కోసం మీకు సహకారం అందిస్తామని మీ వెంటే నడుస్తామని మాకు మీరు సహకరించాలని బేరిపల్లి వైఎస్ఆర్సిపి యువ నాయకుడు మహమ్మద్ రఫీక్ ని బెస్తపల్లి యూత్ కోరడం జరిగిందిఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు సయ్యద్ బాబు, ఈడిగపల్లి హరి పాల్గొనడమైనది

# వేతనాలకై ఆర్టీపీపీ ఉద్యోగుల ధర్నా



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** జనవరి నెల వేతనాలను ఫిబ్రవరి 5వ తేదీ వచ్చిన చెల్లించకపోవడముతో ఆర్టీపీపీలోని అన్ని యూనియన్స్ మరియు అసోసియేషన్స్ ఆధ్వర్యములో సోమవారం ఉద్యోగులు ఆర్టీపీపీ పవర్ గేటు వద్ద ఉదయము 9 గంటల నుండి 10 గంటల వరకు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భముగా నాయకులు మాట్లాడుతూ ప్రతీ నెల వేతనాలు చెల్లించడంలో ఆలస్యం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. అసలు వేతనాలు ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి ఉందని, నాలుగు సంవత్సరాలుగా ఏనాడూ ఒకటో తేదీన వేతనాలు అందలేదని వాపోయారు. ఆర్టీపీపీ విద్యుత్ ఉత్పత్తి లో ముందు వరసలో ఉందని బెస్ట్ ప్లాంట్ అవార్డు ఇచ్చారే కానీ అందుకు కారణమైన ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా ఉండడమేనాని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉద్యోగుల ఆర్థిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని సకాలములో జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీతాలుఇచ్చేవరకుధర్నాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊద్యోగులు యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి అన్వేషణ - 2024 పోటీలలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

- మొదటి బహుమతి కైవసం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు చదువుతున్న విద్యార్థులు పలమనేరు సమీపం లోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జాతీయస్థాయి అగస్త్య సినోప్సీస్ వారి ఆధ్వర్యం అన్వేషణ - 2024 పోటీలలో కళాశాలలో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి చెందిన రెండవ సంవత్సర విద్యార్థులు ఎస్ బణుహీర్,అనికేత్ అరుణ్ సస్మాల్, పి.అన్వార్ అలీ ఖాన్లకు మొదటి బహుమతిగా పదహైదు వేల రూపాయలు నగదు బహుమతి లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి తదితరులు అభినందనలు తెలియజేశారు.




# మదనపల్లె ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన హరిప్రసాద్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె నూతన ఆర్డీఓగా హరిప్రసాద్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ ఆర్డీఓగా పనిచేస్తున్న ఎం.ఎస్.మురళి బదిలీపై వెళ్లారు.ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల బదిలీల్లో భాగంగా కర్నూలు ఆర్డీఓగా పనిచేస్తున్న హరి ప్రసాద్ ను మదనపల్లె ఆర్డీఓగా ప్రభుత్వం నియమించింది.ఈ సందర్భంగా ఆర్డీఓహరిప్రసాద్ మాట్లాడుతూ చారిత్రాత్మక నేపథ్యం కలిగివున్న మదనపల్లె ఆర్డీఓగా నియామకం కావడం ఆనందంగా ఉందన్నారు.డివిజన్ పరిధిలోని ప్రజలకునిరంతరంఅందుబాటులోఉండివారిశ్రేయస్సుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగాస్పందనఫిర్యాదులసత్వరపరిష్కారానికిప్రత్యేకచొరవ చూపుతామన్నారు.నూతనఆర్డీఓహరిప్రసాద్‌కుఏడిఏదీక్షకుమారి,వివిధశాఖల అధికారులు,సబ్‌కలెక్టర్‌కార్యాలయపుఅధికారులు,సిబ్బందిశుభాకాంక్షలు తెలిపారు.

# జమ్మలమడుగు డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన యశ్వంత్



డీఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన యశ్వంత్

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు డిఎస్పీగా యశ్వంత్ పదవీ బాధ్యతలు చేపట్టారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యం లో అన్ని శాఖలఅధికారుల బదిలీ ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం వేగవం తంగా నిర్వహిస్తోంది. ఈ నేపథ్యం లో జమ్మలమడుగు డిఎస్పీగా టి.డి.యశ్వంత్ ను నియమిం చారు. ఈయన చిత్తూరు జిల్లా చంద్రగిరి సబ్ డివిజన్ నుంచి బదిలీపై జమ్మలమడుగుకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు వచ్చిన నూతన డిఎస్పి యశ్వంత్ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు, గొడవలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, గొడవలను ప్రోత్సహించిన అటువంటి వారిపై గట్టిగా ఉంటుందని, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై మరియు ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషికృషిచేస్తామనిఈసందర్భంగాజమ్మలమడుగు డిఎస్పి యశ్వంత్ తెలిపారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి వైకాపా ప్రభుత్వ కృషి

మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** అన్ని వర్గాల అభ్యున్నతికి దోహదపడే విధంగా ముఖ్యమంత్రి నవరత్నాల పథకాలను రూపొందించి వాటి అమలుకు నిరంతర కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఉలిమేళ్ల గ్రామంలో ఎస్.సి కాలనీ, బి.సి కాలనీలో మున్సిపల్ ఇంచార్జి వై.ఎస్.మనో హర్ రెడ్డి గడప గడప కు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ప్రజ లకు అందిన పథకాల గురుంచి వివరించడం జరిగింది.అనంతరంవార్డు ప్రజల తో ముఖాముఖిగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో ఏ ఏ వర్గాలకు అందు తున్నాయెా క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాధరణ పొందుతూ ప్రజల్లో జగన్ పై నమ్మకం మరింత బల పడడం జరుగుతుందని రానున్న కాలంలో కూడా ఇదే నమ్మకాన్ని ముఖ్యమంత్రిజగన్మోహన్‌రెడ్డి పై ఉంచి ఆశీర్వ దించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్ చైర్మన్ హఫీజ్, కోడి రమణ, పార్నపల్లె కిషోర్, ఖాదర్, దాసరి చంద్రమౌళి, మస్తాన్, రవి ఇతర వైఎస్ఆర్సీపీ నాయకులు,నూర్ బాస్ కార్పొరేషన్ చైర్మన్ రసూల్, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ కె ఒలంపియాడ్ పోటీలలో అన్నమాచార్య విద్యార్థులు ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**నందలూరు మేజర్‌న్యూస్:** అబాకస్ వేదిక్ మాథ్స్ లలో ఆర్ కె ఒలంపియాడ్ వారు నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభను కనపరిచిన శ్రీ అన్నమాచార్య అకాడమీ హై స్కూల్ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్‌సమ్మెట శివప్రసాద్ సోమవారం అభినందించారు. కోడూరులో ఆదివారం జరిగిన పోటీలలో 17 పాఠశాలల విద్యార్థులు 400 మందికి పైగాపోటీ పాడగా నందలూరు మండలం నుండి శ్రీ అన్నమాచార్య అకాడమీ హై స్కూల్ విద్యార్థులు 21 మంది పోటీలలో పాల్గొన్నారని వారిలో 8 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపరచి ప్రథమ స్థానంలో ఇద్దరు, ద్వితీయ స్థానంలో ముగ్గురు, తృతీయ స్థానంలో ముగ్గురు, విజేతలుగా నిలిచినట్లు ఆయనతెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు బాలాంజనేయులు, డైరెక్టర్స్ మాడపూరి హేమలత, ఉమా మహేష్, ఉపాధ్యాయులు షఫీఉల్లా , శ్రవంతి, లక్ష్మి ప్రియాంక, శివకుమారి, గోపిక పాల్గొన్నారు.

# కర్రసాములో ప్రతిభ చాటిన పోరుమామిళ్ల క్రీడాకారులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** నెల్లూరు లోని చిల్డ్రన్ పార్క్ నందు ఈనెల 4వ తేదీ సౌత్ జోన్ కర్రసాము పోటీలు జరిగాయి. ఈ పోటీలలో పోరుమామిళ్ల నుండి క్రీడాకారులు పాల్గోని 6 రజత పతకాలు సాధించినట్లు మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు,కర్ణాటకరాష్ట్రాలనుండి దాదాపు 250 క్రీడాకారులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఇండియా కర్రసాము అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.శ్రీహరి పాల్గొన్నట్లు మాస్టర్ తెలిపారు. సబ్ జూనియర్స్‌బాలురవిభాగంలోవెంకటతేజేస్,శ్రీనిజ్‌రజతపతకాలు, బాలికల విభాగంలోయం. తస్వీక,అయేమమ్‌రజతపతకాలు,కెడెట్ విభాగం లో నాగుర్ భాష, నోమన్ అహ్మద్ రజత పతకాలు సాధించినట్లు మాస్టర్ తెలిపారు.

# ఎన్ఎస్ఎల్ టెక్స్టైల్ కంపెనీ డీజీఎం గుండెపోటుతో మృతి



**పులివెందుల క్రైమ్‌మేజర్‌న్యూస్ :** పులివెందుల ఎన్ఎస్ఎల్ టెక్స్టు కంపెనీ డీజీఎం కురుబ నాగరాజు 48 సంవత్సరాలు సోమవారం ఉదయం ఏడు గంటలకు గుండెపోటుతో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే నైటు రెండు గంటల 45 నిమిషాలకు ఛాతినొప్పి రావడంతో పులివెందుల పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్లి చికిత్స చేయించుకున్నారు. నాకు ఆరోగ్యం బాగుంది ఏం పరవాలేదు అని వైద్యులకు చెప్పడంతో తిరిగి ఎన్ఎస్ఎల్ కంపెనీకి వెళ్లారు. మళ్లీ రెండు గంటల తర్వాత చాతి నొప్పి ఎక్కువ రావడంతో మరో యొక్క పులివెందుల పట్నంలో ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ ఆయనకు చికిత్స చేస్తుండగానే మృతిచెందాడు. ఆయన మృతి చెందడంతోఎన్ఎస్ఎల్‌కంపెనీ ఉద్యోగులు యాజమాన్యం శోకసముద్రంలో మునిగిపోయారు. అందరిని అభిమానించే మంచిగాఅందరితో కలుపుగోలుగా కలసి ఉంటాడని దూరమైనందుకు చాలా బాధాకరంగా ఉందని చెప్పారు.

# కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**చెన్నూరు మేజర్ న్యూస్ :** కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో రామనపల్లిలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపులో భాగంగా సోమవారం ఐదవ రోజు రామనపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాషా తెలియజేశారు. వైద్య శిబిరానికి డాక్టర్ నారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అక్కడికి విచ్చేసిన గ్రామ ప్రజలందరికీ డాక్టర్ బిపి, షుగర్ మొదలగు వైద్య పరీక్షించి నిర్వహించి తగిన మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పోషక విలువలు కలిగిన ఆహారము తీసుకొని డాక్టర్ సలహా మేరకు మందులను వేసుకోవాలని తెలియజేశారు. ప్రతి వ్యక్తి కూడా సరైన జీవనశైలితో నివసించినట్లయితే తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించిన వారు అవుతారని ప్రతిరోజు క్రమం తప్పకుండా చిన్నచిన్న వ్యాయామాలు చేస్తూ సమయానికి ఆహారం తీసుకుని, మంచి నిద్రను కలిగి ఉండాలని తెలియ జేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకమై అక్కడి ముఖా ముఖి చర్చించి ఆరోగ్య సంబంధమైన సూచనలను, సలహాలను గ్రామీణ ప్రజలకు తెలియ జేయడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి దేవి, వాలంటీర్లు,పాఠశాల ఉపాధ్యా యులు,గ్రామ పెద్దలు రఘునాథరెడ్డి, స్వరూప రాణి మొదలగు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా మెడికల్ క్యాంపు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్,వాలంటీర్లను నిర్వహించినందుకు వారిని అభినందించారు.

## పుల్లంపేట గ్రామపంచాయతీలో సిసి రోడ్లు పనులుప్రారంభం



**పుల్లంపేట మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం పుల్లంపేటగ్రామపంచాయతీలోనిగ్రామ పంచాయతీ నిధుల కింద 20 లక్షల రూపాయలు నిధులతో పలు వీధులలో సిసి రోడ్లు పనులు ప్రారంభించడం జరిగినది నాగలపురి గట్టు రెండవ వీధి మూడవ వీధి పార్వతిపురం నందు బుధారపు సతీష్ ఇంటి నుండి శీపాల ఉమా మహేష్ ఇంటి వరకు గుంటి కొండయ్య స్వామి వీధి కొమ్మూరు వీధి మరియు లచ్చింపల్లి వీధి నందు సిసి రోడ్లు ప్రారంభించడం జరిగినది ప్రజలందరూ హర్షం వ్యక్తం చేయడం జరిగినది నాగలి పూరి గట్టు లోని రెండవ వీధి నందు ఎంపీపీ చేతుల మీదుగాభూమి పూజ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమం నందు గ్రామసర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి వైస్ ఎంపీపీ పార్థసారథి జడ్పిటిసిగీతారామనాథం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి సొసైటీ చైర్మన్ రంగారెడ్డి దొండపల్లి సర్పంచ్ మనీ టీకమ్మపల్లి ఎంపీటీసీ చంగయ్య నాగలాపురి గట్టు వార్డు మెంబర్ విజయలక్ష్మి షేక్ అలీ జహారాభి వైసీపీ నాయకులు సామా రాంబాబు బికేమని పోలిచెర్ల బాలసుబ్రమణ్యం వీసం సిద్ధారెడ్డి విశ్వహిందూ పరిషత్ జై సింహా స్వామి మైనార్టీ నాయకులు అల్లి పంచాయితీ కార్యదర్శి పెంచలయ్య వాలంటరీలు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది

# మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఫ్లెక్సీలు తొలగింపు సబబు కాదు

– టిడిపి నాయకులు నాగుర్ వల్లి వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా పుట్టిన రోజుని పురస్కరించుకొని ఇటీవల బెంగళూరు బస్టాండులో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తొలగించడం సమంజసం కాదని టిడిపి నాయకులు నాగూర్ వలి హితవు పలికారు. స్థానిక బెంగళూరు బస్టాండ్ నందు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు షంషీర్,షేక్ షైదు, హసీనాతదితరులతోకలిసిఆయన మాట్లాడుతూ తమ ఫ్లెక్సీలు తొలగిం చాలని కోరితే మేమే తోలగించేవారమని, వారి ఉత్సాహం వ్యక్తుల మధ్య మైత్రి దెబ్బ తీసేవిధంగా ఉందన్నారు. అధికార పార్టీ నాయకులే సమన్వయం పాటిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే అతిగా స్పందించారని ఆయన వెల్లడించారు. విగ్రహం పెట్టించిన వ్యక్తికే అవమానం పరిచే విధంగా ఫ్లెక్సీలు తొలగించడం శోచనీయమన్నారు. కేవలం ఫ్లెక్సీల కోసమే ఎంత రాద్ధాంతం చేయడం అవసరమా అన్నారు. షాజహాన్ బాషా అందరి హితం కోరే నాయకుడని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటువంటి విధానాలకు స్వస్తి చెప్పి స్నేహపూరిత వాతావరణానికి బాటలు వేయాలని పేర్కొన్నారు.



# పల్లెపల్లెకు బిజెపి..గడపగడపకు కమలం

– బిజెపినేత గాలి హరిప్రసాద్

**వేంపల్లె మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల నైపథ్యం లో పల్లెపల్లెకు బిజెపి.. గడపగడపకు కమలం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక బిజెపి నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9,10,11 తేదీల్లో పల్లెకుపోదాం బిజెపి కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో ఉన్న బాధ్యత గల ప్రతి కార్యకర్త మూడు రోజులు వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లి పని చేయాలన్నారు. ప్రధాని మోడీ గడిచిన పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్దిపొందిన వారిని కలిసి అభివృద్ధి, సంక్షేమం గురించి అవగాహన కల్పించాలన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో ప్రధాని మోడీని 3వ సారి గెలిపించి, దేశాన్ని ముందుకు నడిపించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామం, రాష్ట్రం,దేశం అభివృద్ధి చేయాలంటే మోడీ ప్రభుత్వమే శరణ్యమన్నారు. అవినీతి అసమర్ధ వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు రామచంద్రా రెడ్డి, మహేశ్వరరెడ్డి, సుస్మా, సునీల్, ప్రసాద్ రెడ్డి, చంద్ర, మహేష్ రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపు తథ్యం

## భారీగా టిడిపిలో చేరుతున్న ప్రజలు – టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్** : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపు తథ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి అన్నారు సోమవారంజమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని కన్నెలూరు 9వ వార్డులో పర్యటించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి 9వ వార్డులో భారీగా టిడిపిలో చేరికలు వస్తున్నాయని ప్రజలు స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు టిడిపిలో చేరిన వారికి భూపేష్ రెడ్డి పలు కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భూపేష్ రెడ్డి. పార్టీలో చేరిన వారు మాజీ సాక్షి అడ్వర్టైజ్మెంట్ సుబ్బరాయుడు, రామాంజనేయులు, వీరభద్రయ్య, సుబ్బరాయుడు, పుల్లయ్య, కళావతి, రవణమ్మ, తదితరులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగి ంది. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన వారు కష్టపడి పనిచేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ తీసుకున్న మేనిఫెస్టో నిర్ణయాల మేరకు ప్రజలకు అన్ని రకాలుగా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నవనీశ్వర్ రెడ్డి, దేవగుడియూత్, కొండయ్య, దస్తగిరి, మునిస్వామి, మధు, దేవేంద్ర రెడ్డి, దాడిశెట్టి శ్రీను,సురేష్, కిషోర్,ప్రశాంత్, హెూసన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## కమలాపురం నూతన తహసిల్దారుగా సుబ్రహ్మణ్యం



**కమలాపురం మేజర్ న్యూస్ :** కమలాపురం నూతన తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన సుబ్రహ్మణ్యం, ఎన్నికల బదిలీలో భాగంగా తిరు పతి జిల్లా నుంచి వైయస్సార్ జిల్లా లోని కమలాపురం మండలానికి బదిలీ అయ్యి సోమవారం బాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు..

## నాగూర్ షరీఫ్ దర్గాను దర్శించుకున్న అమీర్ బాబు



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** తమిళనాడులోని ఎంతో ప్రాముఖ్యమైన నాగూర్ షరీఫ్ దర్గాను దర్శించుకున్న కడప నియోజకవర్గం మాజీ టిడిపి ఇన్చార్జ్ వి ఎస్ అమీర్ బాబు, అనంతరం మత గురువులను కలిసి దీవెనలు అందుకున్నారు, ఆయనతోపాటు తాజుద్దీన్, సి ఎస్ నాసిర్, అలీ తదితరులు పాల్గొన్నారు..

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**చెన్నూరు మేజర్న్యూస్:** మండల సర్వ సభ్య సమావేశం మంగళవారం ఉదయం మండల పరిషత్ సభ భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ తెలిపారు. ఈ సమావేశం ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలోరోడ్లు,పారిశుద్ధ్యం,విద్యా,వైద్యం,విద్యుత్తు, వ్యవసాయం,ఉపాధిహామీమొదలగు అన్నిశాఖల అధికారులతో సమీక్ష జరుగుతుందన్నారు. కావున మండల స్థాయి అధికారులు,పంచాయతీకార్యదర్శులుపూర్తిసమా చారంతో ఈసమావేశానికితప్పకహాజరుకావాలని ఆయన కోరారు. అంతేకాకుండాజడ్పిటిసిసభ్యులు,ఎం పీటీసీలు, మండల కో–ఆప్షన్సభ్యులు,సర్పంచులు హాజరుకావాలని కోరారు.

## 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్గా రవి శంకర్ బాధ్యతలు స్వీకరణ



**సిద్ధవటం మేజర్న్యూస్ :** సిద్దవటం మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్గాపి.రవి శంకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 11వఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్గా పనిచేసిన ఎన్. శ్రీనివాసరావు కర్నూలు 2వ బెటాలియన్ కు బదిలీ కాగా కర్నూలు 2వ బెటాలియన్లో పనిచేస్తున్నరవిశంకర్ 11వబెటాలియన్కమాండెంట్గా బాధ్యతలు స్వీకరిం చారు. 1984 సంవత్సరంలో సబ్ ఇన్స్పెక్టర్గా విధుల్లో చేరి అంచలంచలుగా కమాండెంట్ స్థాయికి ఎదిగారు. ఈయన టీటీడీలో విజిలెన్స్ అధికారిగా 10 సంవత్సరాలు పనిచేశారు. అలాగే ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ విభాగంలో ఎస్పీగా పనిచేసి తిరుపతి, కడప జిల్లాలో దాదాపు రూ. 5 కోట్లు విలువ చేసే ఎర్రచందనం దుంగలనుసీజ్ చేయడంతో పాటుగా 900 మంది ఎర్రచందనం నిందితులను పట్టుకుని జైలుకు పంపారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ బెటాలియన్ అభివృద్ధికి, సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం దుర్గా మాత ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అడిషనల్ కమాండెంట్ పి.ఎన్.డి ప్రసాద్, డిఎస్పీ జయప్రసాద్, ఆర్ఐ లు శ్రీనివాసరావు, అలీ బాషా, రంగారావు, సి.ఆర్.కే రాజు, దానయ్య, ఆర్.ఎస్.ఐ లు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు ఏడుగురు అరెస్ట్

**ములకలచెరువు,మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపల్లి పంచాయతీ బిల్లూరువారిపల్లి సమీపంలో సోమవారం సాయంత్రం పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో ఎస్సై సి టీ స్వామి తన సిబ్బందితో దాడులు జరిపి ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ 24250/- స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడిలో ఏఎస్ఐ నజీర్ భాష, హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ నాయక్ , సిబ్బంది సుబ్రహ్మణ్యం, బావజాన్ పాల్గొన్నారు.




## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ మాధవస్వామి పార్వేట పూర్తి



**మైదుకూరు మేజర్న్యూస్ :** 16 పల్లెల పర్వేట పూర్తిచేసుకుని జమ్మి చెట్టు వద్దకు బయలుదేరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ మాధవస్వామి ఊరూరా అనేదికార్యక్రమాలతోఊరేగింపుగాకొనసాగిభక్తుల ఆనందానికి కారణభూతమై స్వామివారిరథంమళ్లీమైదుకూరుకుచేరుకున్నది. ఈకార్యక్రమంలో మాధవ రాయస్వామిఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు, డైరెక్టర్ గురు ప్రసాద్, భూమిరెడ్డి వెంకటసుబ్బయ్య, జిటి శ్రీధర్, శీలం లాలయ్య పాల్గొన్నారు.

## రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు




**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్ విద్యార్థిని విద్యార్థులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితిఆధ్వర్యంలో నగరిగుట్ట, బాకరాపురం పట్టణ ప్రాథమిక వైద్యాశాల ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, సంపత్ కుమార్, జగన్నాథ్ ల సహకారంతో సోమవారం రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి స్నేహిత అమృత హస్తం సేవాసమితిసేవలనుకొనియాడారు,అనంతరంప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ల్యాబ్ టెక్నీషియన్ లను, సేవాసమితి వారి ని దృశ్యాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సేవాసమితినేత్రసేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో అదనపు ఎస్పీ లోసారి సుధాకర్కు ఆత్మీయ సత్కారం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఇటీవల అదనపు ఎస్పీగా కడపకు బదిలీ అయిన ప్రముఖకవి లోసారిసుధాకర్నువైయస్సార్జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పోలీసు గెస్ట్హౌస్ నందు అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యక్షులు డా.చింతకుంట శివారెడ్డి, కార్యవర్గ సభ్యులు డా.వెల్లాల వెంకటేశ్వరాచారి తదితరులు కలసి ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా రచయితల సంఘంఅధ్యకక్షులుఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ సుధాకర్ పోలీసుశాఖలో గొప్ప పాలనాదకక్షునిగా, సాహిత్యరంగంలో అద్వితీయకవిగా విశేష సేవలందిస్తున్నారన్నారు. గత ఏడాది డిసెంబర్లో నిర్వహించిన 'మహాసభలు' గురించి చర్చించినట్లు తెలియజేశారు. భవిష్యత్లో సంఘం నిర్వహించే పలు కార్యక్రమాల్లో భాగస్వాములు కావలసిందిగా కోరినట్లు తెలిపారు. రచయితల సంఘం ఉపాధ్యక్షులు డా.చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ లోసారి సుధాకర్ రచించిన 'మైనపు బొమ్మలు' కవితా సంపుటి యోగి వేమన విశ్వవిద్యాలయంతోపాటు పలు ఇతర విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశంగా ఉండడం హర్షణీయమన్నారు. కవి అయిన పోలీసు అధికారి అదనపు ఎస్పీ హెూదాలో కడపలో ఉండడం సాహితీవేత్తలకు మరింత ప్రోత్సాహాన్ని కలిగించే అంశమన్నారు. మూల మల్లికార్జునరెడ్డికి సన్మానం : ఇటీవల 'రాయలసీమ నాటకరంగ వికాసం' పుస్తకానికి నంది పురస్కారాన్ని అందుకొన్న ఆచార్య మూల మల్లికార్జునరెడ్డిని అదనపు ఎస్పీ లోసారి సుధాకర్ ఆత్మీయంగాసత్కరించారు. కార్యక్రమంలో డా. వెల్లాలవెంకటేశ్వరాచారిలోసారి సుధాకర్పై రాసిన అభినందన పద్యాలను ప్రముఖ నటుడు వలసి గాండ్లసుబ్బరాయుడుగానంచేసి వినిపిం చారు. రచయిత జార్జి, నటుడు రామయ్య పాల్గొన్నారు

## పంచముఖ వ్యూహం, 6 సూత్రాలతో సిద్ధం

### – డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్న్యూస్:** పంచముఖ వ్యూహం, 6 సూత్రాలతో రానున్న ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వాల వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో చెప్పడం, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమా లను ప్రజలకు గుర్తు చేయడం, అలాగే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏమి చేస్తుందో వివరించడంతో పాటు పార్టీ సంస్థాగతంగా పటిష్టపరచడం అనే పంచముఖ వ్యూహాలతో కాంగ్రెస్ ఎన్నికలను ఎదుర్కోంటుందని తులసిరెడ్డి వెల్లడించారు. అలాగే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 సూత్రాల కార్యక్రమాన్ని అమలుచేస్తుందన్నారు. అంతేకాకుండాకర్ణాటక,తెలంగాణరాష్ట్రాల్లో అమలవుతున్న గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ అమలు చేస్తుందని తులసిరెడ్డి అన్నారు.

## చిట్వేలి నూతన ఎంపీడీవోగా ఏ.వెంకట రంగారావు



**చిట్వేలి మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నూతన ఎంపీడీవోగా ఎం వెంకట రంగారావు బాధ్యతలు తీసుకోవడం జరిగింది. అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఎంపీడీవోగా పని చేస్తూ బదిలీలో భాగంగా చిట్వేలి ఎంపీడీవోగా వచ్చారు. నిజాయితీ,విధుల పట్ల నిక్కచ్చిగా వ్యవహరించడం నూతన ఎంపీడీవో ప్రత్యేకతని చెప్పవచ్చు. మండలానికి వచ్చినవెంటనేఆరోగ్య సురక్ష కార్యక్ర మం మండలంలో చాలా తక్కువ స్థానంలో ఉండటం చూసి క్రింది స్థాయి సిబ్బందిని పూర్తిగా బాధ్యతల నిర్వ హణలో చేయడంలో ఆయన విజయం సాధించి నేడు 88.07% తీసుకు రావడం సామాన్యమైన విషయం కాదు అలాగే ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్లో జిల్లాలోనే టాప్ ఫైవ్లో ఉన్నట్లు ఆన్లైన్ రికార్డ్స్ తెలియజేస్తు_న్నాయి. చిట్వేలిలో అభివృద్ధికికృషి చేస్తానని ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుం టానని ఎవరైనా అధికారులు ప్రజలు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్ర మంలో మండల పరిషత్ కార్యాలయ ఏవో మోహన్, ఈ .ఓ .ఆర్డి ,జూనియర్ అసిస్టెంట్ మురళి, సీనియర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు పాల్గొనడం జరిగింది

## బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్



**యర్రగుంట్ల మేజర్న్యూస్ :** యర్రగుంట్ల మండలతహశీల్దార్గా జిసౌభాగ్యలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. పరిగి మండలం నందు తాహశీల్దార్గా విధులు నిర్వహిస్తూ, ఎన్నికల నిమత్తం ప్రస్తుతం బదిలీపై యర్రగుంట్ల తహశీల్దార్గా బాధ్యతలు చేపట్టారు. మునుపు తహశిల్దార్ పనిచేస్తున్న నాగేశ్వరరావు తిరుపతి జిల్లాకు బదిలీపై వెళ్లారు.

## రాజంపేట తహశీల్దారుగా ఇన్నునాథన్ బాధ్యతలు స్వీకరణ



**రాజంపేట ప్రతినిధి మేజర్న్యూస్ :** రాజంపేట తహశీల్దారుగా ఇన్ను నాథన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ తాసిల్దారుగా పని చేస్తున్న ఎం.వి సుబ్రహ్మణ్యం రెడ్డి చిత్తూరు జిల్లా పుంగనూరుకు బదిలీ కావడంతో చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు తాసిల్దార్గా పనిచేస్తున్న ఇన్ను నాథన్ రాజంపేటకు బదిలీ పై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కార్యాలయ డిప్యూటీ తాసిల్దార్, రాజేష్ విఆర్వోలు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలుతెలిపారు.

# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్

**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్

**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం

**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి

**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ

**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైమ్,
రామసముద్రం,

**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# గంజాయి నిందితులు అరెస్ట్...

– రెండు కార్లు,100 కేజీలు గంజాయి స్వాధీనం..



గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలం, రాపూరి వాండ్ల పల్లి పంచాయితీ బత్తలాపురం బి.కొత్తకోట రోడ్డులోని, రిజర్వ్ ఫారెస్ట్ సమీపంలో ఒక ఫార్చునర్ మరియు స్కార్పియో వాహనాలలో 50 గంజాయి ప్యాకెట్లు సుమారు 100 కేజీల గంజాయిని నర్సీపట్నం నుండి తీసుకొని బత్తలాపురం కొత్తకోట రోడ్డు లోని రిజర్వ్ పాస్టర్ ఫారెస్ట్ పోదలలో దాచిపెట్టి ఈ నెల 02వతేదినఉదయం 10 గంటల సమయంలో గంజాయి వాహనాలను తరలిస్తున్నారని సమాచారం అందడంతో ములకలచెరువు సీఐ తమ్మిశెట్టి మధు మరియు ఎస్సై రవీంద్ర తన సిబ్బందితో దాడులు జరిపి అక్కినపల్లి నాగరాజు, బైశెట్టి అనిల్ కుమార్,అక్కినపల్లి మల్లికార్జున,చింతమాకులఓబులేసు, కొసు వారిపాల్లి బాలాజీ అలియాస్ బాలు,ఆవుల కొండయ్య అలియాస్ రవి నిందితులను అరెస్టు చేసి వారి నుండి రెండు కార్లను వారి వద్ద ఉన్న 100 కేజీల గంజాయిని వాటి విలువసుమారు రూపాయలు 25,00,000/– స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఇంకా కొంతమంది ముద్దాయిలను అరెస్టు చేయాలని సీఐ తమ్మిశెట్టి మధు తెలిపారు.ఈ దాడిలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, రమణ, వెంకటేష్, సిరాజ్, నాగిన్, భావజాన్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్వేలిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభం



చిట్వేలి మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం నేడు అతిరధుల మహారధుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది అంబేద్కర్ సర్కిల్ మొదలుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు టిడిపి జనసేన ఉమ్మడిగా నాయకులు కార్యకర్తలు కలిసి బైక్ ర్యాలీ చేయడం జరిగింది. తరువాత కొత్త బస్టాండ్ లో తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని తెలుగుదేశం పార్టీ కోడూరు ఇంచార్జ్ కస్తూరి విశ్వనాధ నాయుడు ప్రారంభించడం జరిగింది. తర్వాత జరిగిన జయహో బీసీ సదస్సులో ఆయన మాట్లాడుతూ బీసీలకుఅన్ని విధాలనష్టం ఈ ప్రభుత్వంలో జరిగిం దని బీసీ ఎస్సీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని తెలుగు దేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అరెస్టుచేసినప్పుడుఅందుకుసంఘీభావంగా రాజ మండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎటువంటి కండిషన్లో లేకుండా ఆయనకు మద్దతు తెలపడం తోపాటు రాష్ట్ర భవిష్యత్తుకోసంఅపార అనుభవజ్ఞుడు స్వర్ణాంధ్ర ప్రదేశ్‌రథసారథి దూరదృష్టి లాంటి వ్యక్తి రాష్ట్రానికి కావాలని ఆనాడే ఆంధ్ర రాష్ట్ర సంరక్షణ కోసం కలిసి పోటీ చేస్తామని చెప్పడం నిజంగా ప్రజల పట్ల పవన్ కళ్యాణ్‌కు ఉన్న బాధ్యత ఏ పార్టీతో అర్థమవుతుంది పవన్ కళ్యాణ్ ఒక అడుగు వెనక్కి వేశాడు అంటే అది తక్కువ అని కాదు ఆయన గొప్పతనానికినిదర్శనంఅన్నారు.జనసేన నాయకులునాగేంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన రెండు వేరు కాదని ఇప్పుడు ప్రస్తుతం మనము అంటేరెండుపార్టీలుఒకటేనని కోడూరికి తెలుగు దేశం పార్టీకి టికెట్ వచ్చిన జనసేనపార్టీకి టికెట్ వచ్చిన అఖండ మెజారిటీతో గెలిపించి బాబుకి పవన్‌కి కానుకగా ఇద్దామని నాగేంద్ర తెలియజేశారు. ఈకార్యక్రమంలోప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వర్ నాయుడు, చిట్వేలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కేకే అలియాస్ కోటేశ్వర చౌదరి, రాజంపేట బీసీ పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి బాలకృష్ణ ,చిట్వేలి మండలం తెలుగుదేశంపార్టీప్రముఖబీసీ నాయకులు గుండయ్య యాదవ్, అనంతయ్య యాదవ్, కోడూరు నియోజకవర్గము తెలుగుదేశం పార్టీ రైతు సంఘం ఉపాధ్యక్షులు బుర్రు సుబ్రహ్మణ్యం యాదవ్ ,జనసేననాయకులుజోగినేనిమనీ, చిట్వేలి జనసేన నాయకులుమాదాసునరసింహ,పగడాల వెంకటేష్, చిట్వేలి లోప్రముఖ తెలుగుదేశంపార్టీ నాయకులు లాయరు బాలాజీ , జనసేన నాయకులుపసల శివ, సుధీర్ రెడ్డి, మాదాసు శివ పాల్గొన్నారు




సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ప్రచార కార్యక్రమం...



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మఆశీస్సులతో యువ నాయకులు రితేష్ రెడ్డి సారధ్యంలో రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయ బావుటా ఎగురవేసి తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడుబహుమనంగా అందివ్వడమే లక్ష్యంగా బద్వేల్ మండలంలోని నక్కలగండి , ఓగూరుకొట్టాలతిమ్మరాజుపల్లె చోట్ల ఎస్సీ కాలనీలలో బద్వేల్ ఇన్ ఛార్జ్ బొజ్జ రోషన్న సతీమణి బొజ్జ అరుణ "బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే సంక్షేమ పథకాలు గురుంచి వివరించి తెలుగుదేశం, జనసేన సుస్థిర కూటమికి మద్దతుగా నిలవాలని కోరారు.. నియోజకవర్గ మహిళాఅధ్యక్షురాలుమాచుపల్లె లక్ష్మీ దేవి. పోరుమామిళ్ల మాజీ సర్పంచ్ హాబీ మున్నిసా సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవి కుమార్ రెడ్డి, కుమారు,వీరంరాజు,తిరుమలయ్య,రామ రాజు, నారాయణ,జయ రాములు వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులురాజు, వెంకటేశ్వర రాజు, జయ రామ, వెంకటరమణ,వినోదు,గంగాధరు, పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# నూతన తహసిల్దార్‌గా టి విజయ కుమారి



**కలికిరి మేజర్‌న్యూస్ :** నూతన తహసిల్దార్‌గా టి. విజయ్ కుమారి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు కలికిరిలో తాసిల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న భాగ్యలత ఎన్నికల బదిలీల్లో భాగంగా అనంతపూర్ జిల్లాకు వెళ్లగా ఆస్థానంలో అదే జిల్లా నుండి బదిలీపై విజయ కుమారి కలికిరికి వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని, వచ్చే ఎన్నికలను సహచర అధికారులతో, సిబ్బంది సహకారంతో నిష్పక్షపాతంగా ప్రయత్నిస్తానని తెలిపారు.

# పెద్దమండ్యం నూతన ఎస్సైగా వెంకటేష్

**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం నూతన ఎస్సైగావెంకటేష్‌సోమవారంబాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై రామాంజ నేయుడు బదిలీపై రాయచోటికి వెళ్లారు.ఎస్సై బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమస్యలపై ప్రజలు నేరుగా తనను కలసి విన్న వించ వచ్చునని తెలిపారు.అసాంఘిక కార్యక్రమాలు,జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీసు సిబ్బంది ఎస్సై కు ఘన స్వాగతం తెలిపారు.



నూతన ఎస్సైగా వెంకటేష్

# లింగాల మండలంలో నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలం లోని ఎన్నికల విధుల్లో భాగంగా నూతన తాసిల్దారుగా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన జమానుల్లా ఖాన్ లింగాల మండలంలో బాధ్యతలు చేపట్టారు. సత్య సాయిజిల్లా అగళిమండలతాసిల్దారుగా పనిచేస్తున్న జమానుల్లా ఖాన్ నేడు లింగాల మండలం తాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టారు.

## రైల్వే కోడూరులో తృటిలో తప్పిన ప్రమాదం




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలో సోమవారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో టోల్గేట్ వద్దనున్న వైయస్సార్ విగ్రహం ఆవరణలో ఉన్న కాంపౌండ్ ను, తిరుపతి నుంచి వస్తున్న లారీ, కారును తప్పించబోయి కాంపౌండ్ కి ఢీకొనడంతో, వైయస్సార్ విగ్రహం ఉన్న లోపల నిచ్చెన ఇరిగి పోయింది. ఆ సమయంలో అక్కడ జనం లేకుండడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. లారీ డ్రైవర్ తప్ప తాగి ఉండటం వల్ల దీనికి ప్రధాన కారణం, దీనివల్ల ఒక అర్ధగంట సేపు రాకపోకలకు చాలా అంతరాయం కలిగింది. హుటాహుటిన వైస్ సర్పంచ్ తోట శివ సాయి, పోలీసులు చేరుకోవడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలక్కుండా నియంత్రించగలిగారు. ఏది ఏమైనప్పటికీ రోడ్డు చుట్టుపక్కల అంగళ్లు లేకుండా చేయాలని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి శాస్త్రీయ నృత్య ప్రదర్శన లో లయోలా విద్యార్థి కి మొదటి బహుమానం



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల లయోలా కళాశాల లో మొదటి సంవత్సరం బి. బి. ఎ విద్యార్థి మధు సుధన్ కి మదనపల్లి బి. టీ కళాశాల లో జరిగిన నృత్య ప్రదర్శన లో భరత నాట్యం ప్రత్యేక విభాగం లో మొదటి బహుమతి రావడం జరిగింది. కావున విద్యార్థి కి కళాశాల ప్రిన్సిపాల్ అమల్ ఆరోక్య రాజ్ సర్టిఫికెట్ ప్రధానం చేసి కృతజ్ఞతలు తెలియజేయండం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువు తోపాటు విద్యార్థికి అనుగుణంగా ఉన్నటువంటి వాటిలో ఆసక్తి చూపే విధంగారాణించాలనిఈసందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సింగారి నాగయ్య మృతి తనను తీవ్రంగా కలచివేసింది

- ఆయన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం
- ప్రముఖ పారిశ్రామికవేత్త,టిడిపి నాయకులు కె.అమరనాథ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** గడిచిన దశాబ్ద కాలంగా తనకు చేదోడు, వాదోడుగా ఉన్న సింగారి నాగయ్య గుండెపోటుతో అకాల మరణం తనను తీవ్రంగా కలచివేసిందని,ఆయన మృతి తమ కుటుంబానికి తీరని లోటు అని ప్రముఖ పారిశ్రామిక వేత్త,టిడిపి నాయకులు అమరనాథ్ పేర్కొన్నారు. సోమవారం మదనపల్లె మండలం,పోతపోలు గ్రామ పంచాయతీ గాండ్లపల్లెలో జరిగిన నాగయ్య అంత్యక్రియలకు ఆయన హాజరయ్యారు. ఇందులో భాగంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అంత్యక్రియలుకు ఆర్థిక సహాయాన్ని అంద జేస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా అమరనాథ్ మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకొంటామని,సింగారి నాగయ్య లేనిలోటు తీర్చలేనిదన్నారు.అయన కుటుంబానికి బెంగళూరులో రూ.కోటి విలువ చేసే కుంట స్థలంతోపాటు అయన ఇద్దరు కుమారులకు శ్రీనివాసపురం జ్యూస్ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు కల్పిసామని హామీ ఇచ్చారు.భగవంతుడు అయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని ప్రార్థించారు.ఆయన బిడ్డలను తన బిడ్డలుగా చూసుకుంటానన్నారు. నాగయ్య మృతితో తన కుడిభుజం కోల్పోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో యమున,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వరి పంటలో యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన అవసరం



మండల వ్యవసాయ అధికారి షరీఫ్

**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులందరూ వ్యవసాయ పనులు చేపట్టేందుకు అవగాహణ కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి షరీఫ్ తెలిపారు.సోమవారం రైతులతో వ్యవసాయ అధికారి షరీఫ్ మాట్లాడుతూ వాతావరణ ములు ఉష్ణోగ్రత మరియు వర్షాభావ పరిస్థితులు ఉండడం వలన వేసంగిలో నీటిలోని ఉప్పుశాతం పెరగడం వలన వరి పంటలో నాట్లు వేసిన తర్వాత ఎదుగుదల లేకపోవడం, పసుపు రంగులోకి మారడం, చనిపోవడం జరుగుతుంది. కాబట్టి నాట్లు వేసే ముందు ఆఖరి దుక్కిలో జింక్ ఎకరాకు 10 కేజీలు వేసుకోవాలి.నాట్లు వేసుకున్నట్లైతే పొలంలో నీటి పరిమాణం ఎండిపోకుండా చూసుకోవాలి, తరచుగా నీరు మార్చుతూ ఉండాలి. 0జింక్ 2 గ్రాములు మరియు 19:19:19 - 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి వారానికి ఒకసారి 30 రోజులవరకు పిచ్చి కారీ చేసుకోవాలి. దీర్ఘకాలం లో తీసుకోవలసిన జాగ్రత్తలు పచ్చి రొట్ట ఎరువుల పెంపకం,సేంద్రియ ఎరువుల వాడకం, దమ్ము చేసే విధానం లోతుగా కాకుండా రోటోవేటర్ తో చేసుకోవడంఉపయోగపడుతుందనీ అయనతెలిపారు.



## కౌన్సిలర్లతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ వైస్ చైర్మన్

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ లో సోమవారం వైయస్సార్సీపి మైనార్టీ నాయకులు మేస్త్రి ఖాజా కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు ఇంచార్జ చిన్నరాజా, 38వ వార్డు ఇన్చార్జ్ పల్లా సురేష్, 41వ వార్డు ఇన్చార్జి గంజికుంట ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పిట్టా బాలాజీ, మన్యం సత్యం, కంకర గౌస్, జిలాన్, వద్ల ఖలీల్, 19వ వార్డు ఇంచార్జ చాంద్ భాషా(చాను), వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తులు సమర్పించిన నాయకులు

**రాయచోటి, మేజర్ న్యూస్ :** విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్ లో రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థి కొరకు దరఖాస్తులను అన్నమయ్య జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అల్లాబకష్, గాజుల భాస్కర్, షేక్ మొహమ్మద్ఇస్మాయిల్,కత్వాల్మహమ్మద్ రఫీక్ లు సోమవారం సమర్పించారు. అలాగే అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రాయచోటి, తంబళ్లపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులు గా కూడా దరఖాస్తులను సమర్పించారు. దరఖాస్తు సమర్పించినవారిలోగోసాలదేవి,శాంతయ్య,శ్రీమతిడిసిసిఅధ్యక్షుడు, రాయచోటి చెన్న కృష్ణ లు టికెట్ ఆశిస్తున్నట్లు తెలిసింది. అన్నమయ్య జిల్లాకు చెందిన ఈ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ పార్టీలో గత పది సంవత్సరాలుగా సేవలందిస్తున్న వారే. అన్నమయ్య జిల్లాలో పార్లమెంటు, అసెంబ్లీ టికెట్లు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి వస్తుందో, రాదో వేచిచూడక తప్పదు. ఇటీవల పిసిసి పగ్గాలు చేపట్టిన వైఎస్ షర్మిలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఊపందుకుందనే చెప్పాలి.



## సాంబయ్య వీధిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక గాంధీ రోడ్ లో సాంబయ్య వీధి వ వార్డు టిడిపి ఇంచార్జి డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ" పథకాలను ప్రజలకు వివరిస్తూ కంపత్రాలు పంచిన ప్రవీణ్ రెడ్డి భార్య మౌనిక , అక్క హరిత ఇంటింటికి వెళ్లి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 35 వార్డ్ సబ్బు,37 పొట్టి పాటి గంగాధర్,41 వార్డ్ శూలం శివప్రసాద్, శూలం లక్ష్మీదేవి, మధుబాబు దేవాంగ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి నాగవేణి,మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య,భగసింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, ద్వారకా నగర్ కిట్టు , గంగా సుధాకర్ యాదవ్,ఆచార్ల కాలనీ మార్తల ప్రతాపరెడ్డి, హోటల్ మధు,టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కడప రిమ్స్ లో బిల్లులు తీసుకునేది వేళల్లో రసీదులు రాసేది వందలలో

లంచం లేనిది రాష్ట్రంలో ఏ ప్రభుత్వ సంక్షేమ పథకం కూడా అర్హ్వత ఉన్న వారికి దక్కదు - ఏవి రమణ రైతు

అధికార పార్టీ రికమండేషన్ ఉండాలి లేకుంటే లంచాలు - సీఎం సొంత జిల్లాలో రిమ్స్ అధికారుల చేతివాటం నీరుగారుస్తున్న ఆరోగ్య పథకాలు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అన్ని అర్హతలు ఉండి కూడా ఏ ప్రభుత్వ సంక్షేమ పథకం దక్కాలన్న లంచంతో పాటు అధికార పార్టీ నాయకుల రెకమండేషన్ ఉంటేనే దక్కుతుందని లేకుంటే లేదని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు మైదుకూరు వాసి ఏవి రమణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానికి ప్రత్యక్ష నిదర్శనం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా కడపలో ప్రభుత్వ ప్రధాన వైద్యశాల రిమ్స్ లో గత డిసెంబర్ నెలలో మా కుటుంబ సభ్యుడికి వ్యాధి నిర్ధారణ కోసం స్కానింగ్,ఎక్స్ రే పరీక్షలు చేపించి ఫిలిమ్స్ కావాలని అడుగుతే 3, ఫిలిమ్స్ కోసం2400, రూపాయలు డబ్బులు కట్టించుకుని కేవలం 600, రూపాయలకు మాత్రమే రసీదు ఇవ్వడం జరిగింది. ఏమని అడుగుతే అంతే అన్నారు. ఆ తర్వాత ఈ నెల మూడో తేదీ ఎమ్మారై పరీక్ష కి వెళితే పరీక్ష చేసిన తర్వాత ఫిలిం అడుగుతే 750 రూపాయలు డబ్బులు తీసుకొని 250 లకి మాత్రమే రషీదు ఇవ్వడం జరిగింది. ఇదేమని ప్రశ్నిస్తే అక్కడ ఉన్నటువంటి అధికారి బయట వేలకు వేలు కట్టి తీపించుకుంటారు. ఇక్కడ ఈ డబ్బులకే మళ్లీ ప్రశ్నిస్తున్నారు అని ఎదురు ప్రశ్నలు వేసి ఇక్కడ నుంచి వెళ్లండని మాట్లాడడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏమో రాష్ట్రంలో ప్రజలకు నేను అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ఇప్పటివరకు ఎవరు అమలు చేయలేదని చెప్తా ఉన్నారు. క్రింద జిల్లాలలో అన్ని అర్హతలు ఉండి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకం కోసం అప్లై చేసుకుంటే అధికారి అడిగిన కాడికి డబ్బులు చెల్లించాలి అలాగే అక్కడ లోకల్‌గా ఉన్నటువంటి అధికార పార్టీ నాయకులతోపాటు ఎమ్మెల్యే లెటర్ అన్నా ఉండాలి లేదా ఎమ్మెల్యే ఫోన్ అన్న చేయాలి ఇది కింది స్థాయిలో జరుగుతున్న వ్యవహారం. ప్రస్తుత సమాజంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకానికి అర్హత కలిగి ఉన్న వ్యక్తికి అధికారి అమలు చేయుటకు నిరాకరిస్తే ఆ వ్యక్తి వెంటనే ఆ అధికారిని ప్రశ్నించాలి, అలాగే ఆ విషయాన్ని సమాజం దృష్టికి ఇప్పుడు ఉన్నటువంటి ఈ వివిధ




రూపాలలో తెలియజేస్తే భవిష్యత్తులో పాలకుల హామీలు క్రింది స్థాయిలో అర్హులైన వారికి అధికారులు సక్రమంగా అమలుపరిచే దానికి ప్రయత్నం చేస్తారని అలా చేయకుండా ఉండడం ప్రజల తప్పే అవుతుందని తెలియజేయడం జరిగింది.

# చిన్నారులు,వృద్ధుల సేవలో తరిస్తున్న వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి




– ప్రఖ్యాత ఉపన్యాసకుడు ప్రేమ్ చంద్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మండలంలోని కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థకు ప్రఖ్యాత ఉపన్యాసకుడు ప్రేమ్ చంద్ (ప్రేమ్ టాక్స్),సూర్య కమలలు సోమవారం విచ్చేశారు.వెలుగు సంస్థలోని ప్రత్యేక పాఠశాల, వృద్ధాశ్రమం యొక్క కార్యకలాపాలను సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి కన్వీనర్ భాగ్యలక్ష్మీ వివరించారు.ప్రేమ్ చంద్ చిన్నారులను, వృద్ధులను ప్రేమతో పలకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తరువాత డౌన్ సింధ్రోమ్ ఎలా వస్తుంది,గర్భధారణ సమయంలో తల్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చేసుకోవాల్సిన టెస్టులు గురించి అందరితో పంచుకు న్నారు.మొదటే సమస్యను తెలుసుకొని దాన్ని అరికట్టించడం మంచిదని, లేకుంటే జీవితాంతం తల్లిదండ్రులు బాధ పడాల్సి వస్తుందని తెలిపారు.ఒక బిడ్డ అంగవైకల్యంతో పుడితే ఆ ఇల్లు కానీ ,తల్లి దండ్రులు కానీ ఎంత క్షోభను అనుభవిస్తారో మాటల్లో వివరించలేమని అలాంటి దివ్యాంగులకు సేవను అందిస్తున్న,సేవకు అసలైన నిర్వచనం కనబరుస్తున్న వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి కృషి అమోఘమైందని, దివ్యాంగులను అక్కున చేర్చుకొని,రెండు దశాబ్దాలకుపైగా ఉచిత విద్యనందిస్తూ వృద్ధులకు ఆవాసాన్ని వైద్యాన్ని అందిస్తూ వారి జీవితాలలో వెలుగును నింపుతున్న సార్థకనామధేయుడని ప్రేమ్ చంద్ కొనియాడారు.అనంతరం వెలుగు సిబ్బంది అందరూ కలసి ప్రఖ్యాత ఉపన్యాసకుడు ప్రేమ్ చంద్ ని శాలువాతో సత్కరించి మొమెంటోను,చిన్న బహుమానాన్ని బహుకరించారు.అలాగే సూర్య కమల,మదనపల్లె పట్టణ టూ టౌన్ రైటర్ రామ్మూర్తి,ఏపీఎస్ యుఎఫ్ ప్రణయ్ లని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,వెలుగు సిబ్బంది,చిన్నారులు వృద్దులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

అంధ, బధిర విద్యార్థులకు ఉచితంగా రూ.2.70 లక్షల విలువైన లాప్ టాప్ లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్




**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. సోమ వారం రాయచోటి కలెక్టరేట్ నందలి స్పందన హాల్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా జిల్లా నందలి ఐదు మంది అంధ బధిర విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ 54,000 విలువతో మొత్తం రూ.2.70 లక్షల విలువైన చదువుకోడానికి ఉపయోగపడే సాఫ్ట్వేర్ కలిగిన లాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద ప్రజలను ఆదుకుంటుందని అలాగే విభిన్న ప్రతిభా వంతులకు కూడా వివిధ కార్యక్ర మాలను అమలు చేస్తూ అండగా నిలుస్తోందన్నారు. ల్యాప్ టాప్ లు పొందిన వారు పట్టుదలగా కృషితో బాగా చదువు కొని వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఒక్కొక్క విద్యార్థిని పరిచయం చేసుకొని వారికి అమూల్యమైన సలహాలను అందజేశారు. తమకు ఉచితంగా లాప్ టాప్ లు అందజేసిన కలెక్టర్ కు ఈ సందర్భంగా విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ రావు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్, జిల్లా సెరికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్.వి.కృష్ణ కిషోర్ పాల్గొన్నారు.

# ప్రజల ఆదరణ పొందుతున్న తెలుగుదేశం పార్టీ : టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజవర్గంలో నీ ప్రజల్లో తెలుగుదేశం పార్టీ మంచి ఆదరణ లభిస్తుందని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు సోమవారంజమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజవర్గంలోని మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన పలువురికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి పార్టీలో చేరిన వారు అరుణ్ కుమార్, ఓబుల కృష్ణయ్య, ఓబుళపతి, సుబ్బరాయుడు, మల్లేశ్వరి, చంద్ర ఓబులమ్మ, లింగమ్మ,లక్ష్మీదేవి, నాగలక్ష్మి, కవితలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈసందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లోసైకిల్‌గుర్తుకుఓటువేసి వేయించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. జరగబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని రకాలుగా ప్రజల్లోకి తెచ్చుకొని పోయి ప్రజల ఆదరాభి మానాలు పొందుతుందని అన్నారు అంతే కాకుండా వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ అభివృద్ధి జరగబోయే ప్రజలకు సంక్షేమ పథకాలు చేపట్టకుండా వారి ఇష్టం వచ్చినట్టు పరిపాలన చేయడంతో ప్రజలు విసిగిపోయారని అన్నారు దీంతో ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు కార్యక్రమంలో వెంకటకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోరగుడి రంగు నీటి కాలువ పైన నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు పట్టణంలోని మోరగుడి పంచాయతీ గ్రామం శ్రీరాముని పేట వద్ద ఉన్న రంగు నీటి కాలువ ఆక్రమణకు గురై ఉందని సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి. విజయ్ నిరసన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొరగుడి గ్రామ పంచాయతీ నందు శ్రీరాముల పేట దగ్గర ఉన్న ఎర్ర నీటి కాలువ ఆక్రమమునకు గురైందని తెలిపారు. గతంలో ఈ నీటి కాలువ వెడల్పు చాలా విశాలంగా ఉండేది ఇది రాను రాను కబ్జా కు గురై అక్రమ నిర్మాణాలకు నిలయంగా ఉందని తెలిపారు. వర్షాలు ఎక్కువ కురిసినప్పుడు వర్షపు నీరు గానీ అలాగే స్థానిక ప్రజలు వాడి పడేసే నీరు అంతా కాలువలో చేరి ఆ నీరు అంతా దొమ్మర నంద్యాల ఏటిలోకి చేరి అక్కడ ఇంకిపోయేవి ఇప్పుడు అలా కాకుండా ఆ కాలువ కబ్జాకు గురి కావడం హా కాలువలో ముండ్ల పొదలు పెరిగి, జమ్ము పెరిగి పోవడం నీరు బయటకు వెళ్లకుండా చుట్టుపక్కల ఉన్నటువంటి నివాస ప్రాంతాలకు దుర్వాసన రావడం జరుగుతుంది. ఈ కాలువలో అనేకమైనటు వంటిజంతువులకళేబరాలు , చెత్తాచెదారం వేయడం ద్వారా దుర్వాసన విపరీతంగా రావడం జరుగుతుందని కాలనీ వాసులు వాపోతున్నారు. కావున ఈ గ్రామ సర్పంచ్ అయినటువంటి వారు ఈ రంగు నీటి కాలువ. ను ఆక్రమణకు గురి కాకుండా చొరవ చూపి ఈ గ్రామ ప్రజలకు మరింత సౌకర్యవంతంగా అభివృద్ధి చేయాలని తెలిపారు. కావున ప్రజలకు విష జ్వరాలు రాకుండా ఈ రంగు నీటి కాలువ శుభ్రం చేసి నీరంతా కాలవలోనిలవ కాకుండా యేటిలేకి పోయే మార్గాన్ని చేయాలని కోరారు. అలాగే తక్షణమే కాలువ ఆక్రమణకు అక్రమ కట్టడాలకు గురైన రంగు నీటి కాలువపై సచివాలయం శాఖ మొరగుడి సర్పంచ్ ,ఉన్నతఅధికారులుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అబ్రహాం, నరేంద్ర ,హుస్సేన్ వల్లి, పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** యువత విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించే విధంగా యుక్త వయసు నుండే ప్రణాళికలు రూపొందించుకొని వాటికి అనుగుణంగా ప్రయత్నించాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి నివాసం నందు ఇటీవల నిర్వహించినటువంటి ఆడుదాం ఆంధ్ర క్రీడా కార్యక్రమాలలో విజేతలుగా నిలిచినటువంటి క్రీడాకారులను అభినందనలుతెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని యువతలో గల నైపుణ్యాలను గుర్తించే చర్యల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టినటువంటి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని ఇప్పటికే మంచి ప్రతిభ గల క్రీడాకారులను ప్రభుత్వం గుర్తించడం జరిగిందని ఇది మంచి శుభ పరిణామమని క్రీడాకారులను వైయస్ మనోహర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్ చైర్మన్ ఆఫీస్ కౌన్సిలర్ కోడి రమణ, జేసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లికిషోర్, చంద్రమౌళి పురుషోత్తం డేనియల్ ,రాజశేఖర్ వికలాంగుల నెట్వర్క్ డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మా తొట్లను తొలగిస్తున్నారు విచారణ చేపట్టండి

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ రామకృష్ణకు నగరంలోని రజకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. చందాలు వేసుకుని కొంతమంది దాతల సహాయకారంతో నీటి నిలువ కోసము నిర్మించుకున్న తొట్లను, తొలగించి ప్రహరీ నిర్మాణం చేపడుతున్నారని, కదిరి వారి పల్లె దారి, సబ్ స్టేషన్ దగ్గర గల సర్వే నంబర్ 452 వంక పోరంబోకు స్థలంలో కులవృత్తికి తొట్ల నిర్మాణం చేసుకున్నామని, వంకలు, వాగులపై జీవనం సాగిస్తున్నరజకులకులేని అధికారం వారికి ఎలా వచ్చింది? ఎవరు ఇచ్చారని వాటిపై విషయంపై విచారణ జరిపించి,మాకు న్యాయం చేయాలని కోరారు.



# నేడు మండల సర్వసభ్య సమావేశం

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండల సర్వ సభ్య సమావేశం మంగళవారం ఉదయం మండల పరిషత్ సభ భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ తెలిపారు.ఈ సమావేశం ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో రోడ్లు, పారిశుద్ధ్యం,విద్యా, వైద్యం,విద్యుత్తు,వ్యవసాయం, ఉపాధిహామీ మొదలగు అన్నిశాఖలఅధికారులతో సమీక్ష జరుగుతుందన్నారు.కావున మండల స్థాయి అధికారులు,పంచాయతీకార్యదర్శులుపూర్తి సమాచారంతో ఈ సమావేశానికి తప్పకహాజరుకావాలనిఆయనకోరారు.అంతేకాకుండాజడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీలు,మండలకో-ఆప్షన్ సభ్యులు,సర్పంచులు హాజరుకావాలని కోరారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక రాజారెడ్డి సబ్ స్టేషన్ పరిధిలోని గవిమల్లేశ్వరస్వామిఫీడర్‌నందు మరమ్మతుల కారణంగా నేడు మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జెఇ శివదినేష్ వెల్లడించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. గండిరోడ్డు ఆర్చీ మొదలుకొని ఇమామ్ నగర్, శ్రీరామనగర్, పుల్లయ్యతోట, కాటారామయ్య, పిల్లస్వామిగుట్టతో పాటు తిరుమల థియేటర్ సెంటర్ ప్రాంతాల్లోవిద్యుత్‌సరఫరానిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని విద్యానగర్ పూసలవాడ సచివాలయం ముందు ఆందోళన..

నివాసం ఉన్న ఇండ్లకు ఇంటి పట్టాలు ఇవ్వాలి - రాష్ట్ర ప్రభుత్వం పేదల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేపడుతాం... సిపిఎం





**బద్వేల్ మేజర్ న్యూస్** : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి పేదలు ఇంటి అద్దె కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని అలాగే నివాసమున్న ఇండ్లకు ఇంటి పట్టాలివ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్ లో ఉన్నటువంటి సచివాలయం పూసలవాడ లో ఉన్నటువంటి సచివాలయం దగ్గర ఈరోజు పేద ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పట్టణ నాయకులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి నిరుపేదలు అయినటువంటి ప్రజలు సుందరయ్య కాలనీ పూసలవాడ జ్యోతిబసు కాలనీ ఐలమ్మ కాలనీ మహమ్మద్ కాలనీలో ఉన్నటువంటి నిరుపేదలు బాడుగలు కట్టలేక చాలీచాలని కూలితో బ్రతుకుతున్నారని వారికి ప్రభుత్వం వారు తక్షణమే ఇంటి స్థలాలు కేటాయించి వారికి ఇవ్వాలని అలాగే సొంత ఇల్లు ఉండి కొన్ని సంవత్సరాల నుండి కాపురం చేస్తూ వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో అనేకమంది ప్రజలు బాడుగలు కట్టలేక సొంత ఇల్లు లేకపోవడంతో కష్టాలు పడుతున్నారని వారు తెలిపారు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం మా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయించామని కాలనీలు ఏర్పాటు చేశామని గొప్పలు చెబుతున్నప్పటికీ వారి ప్రభుత్వంలో వారి కార్యకర్తలకు మాత్రమే ఇంటి స్థలాలు ఇచ్చారని మిగతా వారికి ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు బద్వేల్ పట్టణంలో ప్రభుత్వ స్థలాలు భూకబ్జా దారుల చేతుల్లో ఉన్నాయని వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆ స్థలాలను ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని నిరుపేదలైనటువంటి బాడుగ ఇండ్లలో ఉన్నటువంటి వారికి తక్షణమే ఇంటి పట్టాలి ఇచ్చి వారికి న్యాయం చేయాలని వారు కోరారు అలాగే ఏళ్లు తరబడి సొంత ఇంటికి కనీసం రాష్ట్ర ప్రభుత్వం పట్టా ఇవ్వకపోవడం దారుణం అన్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు స్పందించి నిరుపేదలైనటువంటి ప్రజలకు తక్షణమే స్థలాలు కేటాయించాలని అలాగే నివాసమున్న ఇండ్లకు ఇంటి పట్టాలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు ప్రజలు తీసుకొచ్చిన అర్జీలను సచివాలయ సిబ్బందికి ఇవ్వడం జరిగిందన్నారు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించకపోతే పేద ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంగనపల్లి నాగార్జున ఆంజనేయులు బాల గురయ్యా రాయప్ప రాజగోపాల్ అనంతమ్మ బాలమ్మ మోక్షమ్మ కైరున్ బి మస్తాన్ బి ఫాతిమా నాగమ్మ గంప సుబ్బరాయుడు ముస్తఫా రాయప్ప తదితరులు పాల్గొన్నారు ఇచ్చినటువంటి అర్జీలకు స్పందించకపోతే పెద్ద ఎత్తున 35 వార్డ్ లో ఉన్నటువంటి ప్రజలతో ఆర్డిఓ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు తెలిపారు

## ఓటమి భయం పుట్టుకున్న అంజాద్ భాషకు

- అంజాద్ భాష సంస్కారం బయటపడుతుంది
- ఆసుపత్రిలో చూపించండి
- కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప గారిమాధవి రెడ్డి



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** కడప ప్రజలంతా వైసిపి అంజాద్ భాష పనితనాన్ని గమనించి ఎప్పుడెప్పుడు ఇంటికి సాగనం పాలని ఎదురు చూస్తున్నారని కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి అన్నారు, విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఓటమి తథ్యం అని ముందుగానే తెలుసుకున్న అంజాద్ భాషా గురవుతున్నారు కాబట్టి తన అనుచరులు ఎక్కడైనా ఆసుపత్రిలో చూపించాలని అన్నారు, 2014 ఎన్నికల్లో అంజాద్ భాష గెలిచి నిద్రపోయాడా నిద్రపోయాడు, 2019లో జగన్ ప్రభుత్వం వచ్చి అంజాద్ భాష ఎమ్మెల్యేగా గెలిచి కడపలో కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారన్నారు, అభివృద్ధి అనే పదానికి అర్థం తెలియని అంజాద్ భాష ఎన్నికల సమీపిస్తున్న వేళ మీటింగ్లలో ఏదేదో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు, మహిళలను గౌరవించేది కూడా తెలియని మన ఎమ్మెల్యే సంస్కారం గురించి మాట్లాడుతున్నారని తెలిపారు, మహిళలను విమర్శించే మీ ఇంట్లో, మీ పార్టీలో, మహిళలు లేరా గౌరవించేది తెలియదా అన్నారు, అధికారం అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు పెడుతున్నారు, అధికారం ఎవరికి శాశ్వతం కాదు, 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న టిడిపి అభివృద్ధి చేయలేదా, పోలీస్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి సొంత నిధులతో 400 సీసీ కెమెరాలు పెట్టించిన ఘనతతెలియదా అన్నారు, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యం, కడప అభివృద్ధి బాటలో నడవడం జరుగుతుందన్నారు..

## రానున్న ఎన్నికలలో టిడిపి గెలుపు తథ్యం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికలలో టిడిపి గెలుపు తథ్యమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని వసంత పేట (రామేశ్వరం)లో నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జి.సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం అట్ట హాసంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి హాజరయ్యారు. ముందుగా గాంధీ రోడ్డు మున్సిపల్ మోటు వద్ద నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున భారీ ర్యాలీగా నూతన కార్యాలయం వద్దకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ రామేశ్వరంలో టిడిపి కార్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. టిడిపి నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోసం సిద్దంగా వున్నారని వివరించారు. రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాలతో



పాటూ, కడప పార్లమెంట్ స్థానాన్ని కూడా టిడిపి కైవసం చేసుకోనుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం టిడిపికి వున్న ఆదరణ తో గతంలో పార్టీని వీడి వెళ్లినవారు కూడా తిరిగి వస్తున్నారని తెలిపారు. కడపలో వైసీపీ హయాంలో అభివృద్ధి శూన్యమని, టిడిపిని జిల్లాలో అన్ని స్థానాలలో గెలిపిస్తే అభివృద్ధి చేస్తామనిస్పష్టం చేశారు. రానున్న ఎన్నికలలో టిడిపి జనసేన 150 నుండి 160 స్థానాలలో గెలవడం తథ్యమన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పిలుపు నిచ్చిన సిద్దం కు ప్రతిగా ఆ పార్టీని గద్దె దింపేందుకుతాము కూడా సిద్దం, సంసిద్ధమన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన చూసి ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి చేస్తారని నమ్మి ఓటేసిన జిల్లా వాసులకు చేదు అనుభవం ఎదురైందన్నారు. కేవలం జగన్ సీఎం కుర్చీ కోపమే అబద్దాలతో గద్దె ఎక్కారని విమర్శించారు. యువతకు ఉద్యోగాలు కల్పించక, ధరలు పెరిగి మహిళలు, ఫించన్ల కోతతో పలువురు లబ్ధిదారులు, గిట్టుబాటు ధరలు లేక రైతులు నిరాశ, నిస్పృహలతో వున్నారని వివరించారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ జి. వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో టిడిపి కార్యాలయం ఏర్పాటు ఆనందకరమన్నారు. ప్రజలు వారి సమస్యలను ఇక్కడ తెలిపితే పరిష్కారం దిశగాకృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికలలో ప్రొద్దుటూరులో టిడిపి జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. 2024లో రాష్ట్రంలో, ప్రొద్దుటూరులో టిడిపి గెలుపు తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ జబీవుల్లా, మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి, సోములవారిపల్లే మాజీ వార్డు మెంబర్ పూల ఖాజా, టిడిపి నాయకులు, జనసేన నాయకులు శివ కళ్యాణ్ రెడ్డి, మురళీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం అబ్జాద్బాష గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

వైసిపి రీజినల్ జోనల్ కోఆర్డినేటర్ ఎంకే రత్నకుమారి..



**కడప మేజర్న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్బాష గురించి కడప టిడిపి ఇన్చార్జి మాధవి మాట్లాడే నైతిక హక్కు లేదని వైఎస్సార్ సీపీ రీజనల్ జోనర్ కోఆర్డినేటర్ ఎంకే రత్నకుమారి అన్నారు. సోమవారం ఈ సందర్భంగాఆమెమీడియాతో మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ కడప నియోజకవర్గ ఇన్ఛార్జిగా నియమితులైన మాధవి తొలుత నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమం గురించి ఏమి తెలియని మాధవి తొలుత వాటి గురించి తెలుసుకోవాలని సూచించారు. 2014తోపాటు అంతకుముందు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు జిల్లాతోపాటు కడప నగరానికి ఏమి చేశారో తెలియజేయాలన్నారు. అంజద్బాష కులమతాలు ప్రాంతాలకు అతీతంగా అందరిని కలుపుకునిపోతూ అన్ని ప్రాంతాల్లో మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. కడప నగరం ఏ మేర అభివృద్ధి చెందిందో నువ్వు కితాబు ఇవ్వాల్సిన అవసరం లేదని, కళ్లకు కట్టినట్లుగా నగరం అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనిస్తోందని ప్రజలే చెబుతున్నారన్నారు. కడప నియోజకవర్గంలో ఎంతమంది కలిసి వచ్చిన అంజద్ బాషకు ఎదురులేదని, రానున్న ఎన్నికల్లో ప్రజలకు ఆయన బ్రహ్మరథం పడుతూ లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకునేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. మురోసారి అంజద్బాష పట్ల అనుచితంగా మాట్లాడితే చూస్తూఊరుబోమనివారుహెచ్చరించారు. ఈ విషయంగా శ్రీనివాసులురెడ్డి తమ సతీమణిని అదుపులో ఉంచుకోవాలని సూచించారు

## పరిశుద్ధ కన్యక లూర్దుమాత

రెవ ఫా లక్కినేని పీటర్ ప్రభాకర్ - రెవ ఫా మెల్ల బాలస్వామి



**కడప మేజర్ న్యూస్ :** తరతరములు ధన్యురాలని, స్త్రీ లందరిలో ఆశీర్వదింపబడిన పరిశుద్ధ కన్యక లూర్దుమాత అని చెన్నూరు విచారణ గురువులు, సువార్త జాతీయ ప్రసంగీకులు రెవ ఫాలక్కినేని పీటర్ ప్రభాకర్ అన్నారు. స్థానిక మరియాపురం నందు సోమ వారం లూర్దుమాత తిరుణాల



మహోత్సవం సందర్భంగా నాలుగవ రోజు వేంపల్లి విచారణ గురువు రెవ ఫాదర్ మెల్ల బాలస్వామి దివ్యబలి పూజను సమర్పించగా పీటర్ ప్రభాకర్ లూర్దుమాత సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దేవుని అనుగ్రహం కలిగిన మరియ తల్లి పరిశుద్ధాత్మ వరం చేత గర్భం దాల్చి లోక రక్షకుడైన యేసుక్రీస్తుకు జన్మనిచ్చిందని ప్రపంచంలో ఇదే అతిపెద్ద అద్భుత మని ఇలాంటి అద్భుతాలు ఇప్పటివరకు ఎక్కడ జరిగిన సందర్భాలు లేవని అందుకే ఆమె పరిశుద్ధురాలుగా పిలువ బడుతున్నారని వారు కొనియా డారు లూర్దుమాతను ప్రతి ఒక్కరూ ఆదర్శంగాతీసుకుని వారి హృదయ శుద్ధి (కన్నెత్వం) తల్లికి సమర్పించి నప్పుడే నీవు కూడా ధన్యులుగా పిలచెదరని తెలిపారు. పూజ ప్రారంభంలో చెన్నూరు మౌలిక సంఘ సభ్యులు విశ్వాసులు ప్రత్యేకంగా లూర్దుమాత తేరును అలంకరించి మరియాపురం పురవీధుల గుండా జపాలు, పాటలు ఆలపించారు తేరు, పీఠం అలంకరణ చెన్నూరు మౌలిక సంఘ సభ్యులు విశ్వాసులు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక విచారణ గురువు రెవ ఫాదర్ బిరుసు రాజా, సహాయ గురువు ఫా అరుణ్ ఫా గుడిమే దేవసహాయం,ఫా చిన్నప్ప, ఆరోగ్యమాత, క్రీస్తు జ్యోతి ,జె యం జై అమ్మగార్లు, చర్చి పెద్దలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్న్యూస్:** స్థానిక రాజారెడ్డి సబ్ స్టేషన్ పరిధిలోని గవి మల్లేశ్వరస్వామిఫీడర్నందుమరమ్మతుల కారణంగా నేడు మంగళ వారం విద్యుత్సరఫరానిలిపివేయనున్నట్లుజెఇ శివదినేష్ వెల్లడించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండ దన్నారు. గండిరోడ్డు ఆర్చీ మొదలుకొని ఇమామ్ నగర్, శ్రీరామనగర్, పుల్లయ్య తోట,కాటారామయ్య,పిల్లస్వామిగుట్టతోపాటుతిరుమలథియేటర్ సెంటం ప్రాంతాల్లోవిద్యుత్సరఫరానిలిపివేయనున్నట్లుతెలిపారు. వినియోగదారులుఈవిషయాన్నిగమనించివిద్యుత్శాఖకుసహకరించాలని విజ్ఞప్తి చేశారు.